
# ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




రైల్వే సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వసంత విన్నపం


కాకినాడ | సంపుటి:01 | సంచిక:25 | గురువారం | జనవరి 30, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-
published from Kakinada, Vijayawada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana


# నాలుగో సింహామా నవ్వులపాలవ్వకే..




-నీన్నే నడి బజారుకీడుస్తున్నారంటే..
-నడి రెయిలో నిన్ను చూస్తే జడవాలే..
-న్యాయం కోసం వస్తే నయవంచనకు పాల్పడుతుంటే..
-నవ్విపోదా ఈ నయా ప్రపంచం..
-ఎందుకింత నిర్లక్ష్యం.. ఏమిటి పోగాలం..
-ఖాఖీ అంటే కరుణ ఉండాలే తప్ప..కక్ష సాధింపు లేల..
-కాసుల కోసం కేసులు తప్పుదోవ పట్టిస్తారా..
-పరాయి రాష్ట్రంలో పొట్లాట అయితే ..
-స్వరాష్ట్రంలో సమస్య సృష్టిస్తే..
-ఇది మీ వృత్తి ధర్మమా...
మీరెంచుకున్న అధర్మమా..
-చట్టాన్ని కూడా చులకన చేస్తుంటే..
-దిగజారి పోతున్న పోలీసుతో దిగులు చెందుతుంటే..
-దయచూపండయ్యా అంటే దండన వేస్తుంటే..
-లోపం ప్రజలదా..ఈ ప్రపంచానిదా..
-పులివెందులలో పోలీస్ స్టేషన్ ముందే పురుగుల మందు తాగిన బాధితుడు..
-ఇబ్రహీంపట్నం లో వాపోతున్న బాధితులు..
-కేసుల మాఫీకోసం అయ్యో పాపం అంటుంటే..
-తిరువూరు లో కన్నెర్రచేసిన ఎమ్మెల్యే కొలికపూడి..
-మాచవరం ముచ్చట్లు వింటే మానవత్వం మరవాలేమో..
-ఓ పోలీసన్న ఇంత పరువు తక్కువ పనులేలన్న ...

((ప్రజాభూమి ప్రతినిధి,క్రైం,విజయవాడ)
చట్టానికి న్యాయానికి ధర్మానికి ఈ కనిపించే మూడు సింహాలైతే కనిపించని నాలుగో సింహమే రా పోలీస్ అని అగ్ని సినిమాలో సాయికుమార్ డైలాగ్ అదిరింది. కానీ నాలుగో సింహమే నవ్వుల పాలవుతుంటే పక్కున నవ్వుతోంది నేటి సమాజం.

మిగతా 2లో

# నేటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు



-మొదటి దఫాలో పౌరులకు అందుబాటులోకి 161 సేవలు
-వాట్సాప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
వాట్సాప్ గవర్నెన్స్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. మొదటగా 161 సేవలు అందుబాటులోకి తెస్తున్నారు.వాట్సాప్ గవర్నెన్స్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ప్రభుత్వం రేపటి నుంచి అందుబాటు లోకి తీసుకురానున్న నేపథ్యంలో సీఎం సమీక్షించారు. మొదటి విడతగా పౌరులకు 161 సేవలను ప్రభుత్వం అందించనుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు అధికారులు ప్రజంటేషన్ ఇచ్చారు. వాట్సాప్ ద్వారా సేవలను పొందాలనుకునే వారు ఏ విధంగా ఆప్షన్‌లను ఎంచుకుంటారనే దానిపై సీఎంకు అధికారులు వివరించారు. రెండవ విడతలో మరిన్ని సేవలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తుంది. మొదటి విడతలో భాగంగా దేవాదాయ, ఎనర్జీ, ఏపీఎస్ ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాం టీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ వంటి వివిధ శాఖల్లో సుమారు 161 సేవలను ప్రవేశపెట్టనుంది. దేశంలోనే మొదటి సారి వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్నామని, ధృవపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి ఇక స్వస్తి పలకనున్నామని ముఖ్యమంత్రి అన్నారు.


మిగతా 2లో

# మహాకుంభమేళా తొక్కిసలాటలో 30 మంది మృతి

## యూపీ డీజీపీ అధికారిక ప్రకటన



ప్రయాగ్‌రాజ్:మహాకుంభ్ 2025లో మౌని అమావాస్య రోజున అమృత స్నానం చేసేందుకు ప్రయాగ్ రాజ్‌కు కోట్ల మంది భక్తుల తరలి వచ్చారు. ఈ టైంలో మంగళవారం అర్ధరాత్రి తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటపై ఇప్పటి వరకు రకరకాలుగా ప్రచారం జరిగింది. జరుగుతున్న దుష్ప్రచారానికి అడ్డుకట్టే వేసేందుకు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. జరిగిన దుర్ఘటనపై రాష్ట్ర డీజీపీ వైభవ్ కృష్ణ కీలక ప్రకటన చేశారు. కుంభ్‌లో జరిగిన ఘోర ప్రమాదంపై ప్రధానమంత్రి మోదీ సంతాపం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం టచ్‌లో ఉందని పరిస్థితి అందుపులోనే ఉన్నట్టు పేర్కొన్నారు. ఈ ఘటన తనను ఎంతగానో కలచివేసిందన్నారు హోంమంత్రి అమిత్ షా. తమ ఆత్మీయులను కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధను భరించే శక్తిని దేవుడు కల్పించాలని ఆకాంక్షించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటల వరకు 10 లక్షల మంది కల్పవాసులతో సహా 4.24 కోట్ల మంది ప్రజలు పవిత్ర సంగమంలో స్నానాలు చేశారు. ఈ మహా జాతర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 19.94 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న సాధువులపై ప్రభుత్వ యంత్రాంగం పూలవర్షం కురిపించింది.



# ఇస్రో 100వ రాకెట్ ప్రయోగం సక్సెస్

– నింగిలో ఎస్‌వీఎన్ 02 ఉపగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,శ్రీహరికోట
ఇస్రో తన 100వ ప్రయోగంలో భాగంగా నింగిలోకి రాకెట్ పంపించింది. నేటి ఉదయం 6.23 గంటలకు శ్రీహరికోట నుంచి జీఎస్ఎల్‌వీ – ఎఫ్15 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.ఇస్రో శ్రీహరికోట నుంచి ప్రయోగించిన ఈ వందో మిషన్‌లో ఎస్‌వీఎన్ 02 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపించింది..దేశ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్(నావిక్)లో ఇది భాగం. నావిక్ అనేది పూర్తిగా స్వదేశీ ప్రాంతీయ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ.ఇది భారత విమానయాన, నౌకాయాన మార్గాలకు.. ఇతర సైనిక అవసరాలకు ఉపయోగపడుతుంది.'నావిక్'తో భారత్‌లో, భారత సరిహద్దుల నుంచి 1500 కిలోమీటర్ల దూరం వరకు కచ్చితమైన నేవిగేషన్ సమాచారం తెలుసుకోవచ్చు.'నావిక్' కోసం ఇప్పటికే వివిధ ఉపగ్రహాలను నింగిలోకి పంపిన ఇస్రో తాజా ప్రయోగంలో ఒక ఆటమిక్ క్లాక్‌ను నింగిలోకి పంపింది.ఇలాంటి గ్లోబల్ పొజిషనింగ్ వ్యవస్థ పనిచేయడంలో అటామిక్ క్లాక్ చాలా కీలకమని, అందులోనే భారత్ మరింత స్వయం సమృద్ధి సాధించిందని ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ తెలిపారు.జీపీఎస్, గ్లోనాస్ వంటి విదేశీ టెక్నాలజీ మీదనే ఆధారపడుతున్న భారత్, ఇకపై మరింతగానావిక్ మీద ఆధారపడుతుందని రఘునందన్ తెలిపారు.

మిగతా 2లో

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ .. ఇద్దరు మావోయిస్టులు మృతి

రాంచీ: జార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో భద్రతా బలగాలతో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో ఓ మహిళ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సోనువా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం 6.30గంటల ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

ఓ మహిళ సహా ఇద్దరు మావోయిస్టులు మరణించారు. ఘటనా స్థలం నుండి రెండు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు కొల్హాన్ రేంజ్ డిఐజి మనోజ్ రతన్ ఛోటే తెలిపారు. ఈప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు.

# తెలుగురాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల



-ఏపి, తెలంగాణలో ఆరు స్థానాలకు ఎన్నికలు
-నాలుగు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల స్థానాలకు ఎలక్షన్
-నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలు
-ఫిబ్రవరి మూడో తేదిన నోటిపికేషన్
-ఫిబ్రవరి 27న పోలింగ్ .. మార్చి మూడు ఓట్ల లెక్కింపు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి :-
ఎపి, తెలంగాణలో పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఫిబ్రవరి 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. కాగా ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి, ఫలితాలను వెల్లడించనున్నారు.తెలంగాణ, ఎపిలోని నాలుగు ఉపాధ్యాయ, రెండు పట్టభద్రుల స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణాలో వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల స్థా నా ని కి ఎన్నికలు నిర్వహించనున్నారు.ఇది ఇలా ఉంటే మెదక్ – నిజామా బాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ గ్రాడ్యుయేట్ స్థానం నుంచి ప్రస్తుతం జీవన్ రెడ్డి(కాంగ్రెస్) , మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ టీచర్ స్థానం నుంచి కూర రఘోత్తం రెడ్డి, వరంగల్ – ఖమ్మం – నల్లగొండ ఉపాధ్యాయ స్థానం నుంచి అలుగుబెల్లి నర్సి రెడ్డి కొనసాగు తున్నారు. ఈ ముగ్గురి పదవీకాలం మార్చి 29వ తేదీతో ముగియనుంది. దీంతో ఈ మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు..అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

నోటిఫికేషన్ విడుదల – ఫిబ్రవరి 3,నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ – ఫిబ్రవరి 10,నామినేషన్ల పరిశీలన – ఫిబ్రవరి 11,నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ – ఫిబ్రవరి 13,పోలింగ్ – ఫిబ్రవరి 27(ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు),ఓట్ల లెక్కింపు – మార్చి 3



# ఖాకీ చొక్కాలు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి

-అనంతపురం జిల్లాలో క్షీణించిన లా అండర్ ఆర్డర్
- గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో భయానక పరిస్థితి
-ఏమీ చేయలేని స్థితిలో కలెక్టర్, ఎస్పీ, డీఐజీ
-అధికారమే ఆయుధంగా టీడీపీ నేతల తీరు
-పోలీస్‌స్టేషన్లలోనూ బాధితులకు జరగని న్యాయం..
-కౌంటర్ కేసులతో బాధితులపైనే నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారు?
-కేసు పెట్టడానికి వస్తే గుడ్డలూడదీసి కొట్టడం ప్రజాస్వామ్యమా?
-అసలు అంబేద్కర్ రాజ్యాంగం ఉన్నట్టా, లేనట్లా?
-ఊర్లు విడిచివెళ్లాలని పోలీసులే ఉచిత సలహాలు ఇవ్వడం ఏంటి?
-ప్రజాప్రతినిధుల పర్మిషన్‌తో ఊర్లకు వెళ్లాలా?
-అధికార పార్టీ నేతలకు పోలీసుల వత్తాసు
-జర్నలిస్టులనూ వ్యతిరేక వార్తలు రాస్తే రైలు పట్టాలపై పండబెడతామంటూ బెదిరింపులా?
-ధ్వజమెత్తిన వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి
-పరిస్థితిలో మార్పురాకుంటే ప్రజాస్వామ్య పోరాటం తప్పదంటూ హెచ్చరిక

2

ప్రజాభూమి

## నేటి నుంచే రాష్ట్రంలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు

మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని, ఆ దిశగా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గతేడాది అక్టోబర్ 22న మెటాతో ఒప్పందం చేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను డిజిటల్ టెక్నాలజీ వినియోగంలో అగ్రగామిగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్న తరుణంలో పాలన, ప్రభుత్వ సేవలను పౌరులకు వేగవంతంగా అందజేయడానికి ఈ విధానం సులభతరం కానుంది. రేపు వాట్సాప్ గవర్నెన్స్ సేవలను ఐటీ, విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సమీక్షలో సీఎస్ కె.విజయానంద్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రైల్వే సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వసంత విన్నపం



ప్రజాభూమి ప్రతినిధి,జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవారం మైలవరం నియోజవర్గంలో రైల్వే శాఖకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో రైల్వే జనరల్ మేనేజర్ సమక్షంలో జరిగిన రైల్వే బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే వసంత ప్రస్తావించారు.ఈ సందర్భంగానే ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ,రైల్వే గతి శక్తి బోర్డు మంజూరు చేసిన పూర్తి చేసిన ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.ఇబ్రహీంపట్నం మండలంలోని కొండపల్లి వద్ద లెవల్ క్రాసింగ్ (ఎల్.సి) 140 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB), ఇబ్రహీంపట్నం మండలంలోని ఈలప్రోలు వద్ద ఎల్.సి 147 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB), విజయవాడ గ్రామీణ మండలంలోని రాయనపాడు వద్ద ఎల్.సి నెంబరు 148 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి + రోడ్ అండర్ బ్రిడ్జి (ROB+RUB)విజయవాడ గ్రామీణ మండలంలోని గొల్లపూడి వద్ద ఎల్.సి నెంబరు 150 వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి (ROB) నిర్మించాలని కోరారు.విజయవాడ రూరల్ మండలంలోని రాయనపాడు గ్రామ ప్రాంతంలో మూడు అదనపు ట్రాక్‌లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు. దీని కారణంగా రెండు వైపులా ఉన్న కాలువలు పూర్తిగా మూసివేయబడ్డాయన్నారు. రైల్వే శాఖ ద్వారా రెండు వైపులా కొత్త డ్రెయిన్లు నిర్మించనున్నారన్నారు. తాగునీటి పైపు లైన్లు కూడా దెబ్బతిన్నాయన్నారు. పైపులైన్లను మరమ్మతు పనులు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు.రైలు నంబర్ 07755 డోర్నకల్ నుండి విజయవాడ ప్యాసింజర్‌ను కోవిడ్ సమయంలో నిలిపివేశారని అన్నారు. వ్యవసాయ కార్మికులు ఇరు తెలుగు రాష్ట్రాల నుంచి వ్యవసాయ పనులకు వెళ్లడానికి ప్రతిరోజూ ప్రయాణించే వారికి సౌకర్యంగా ఉండేలా దీనిని వెంటనే పునరుద్ధరించాలన్నారు. ఇది వారి జీవనోపాధికి చాలా అవసరమని పేర్కొన్నారు.అలాగే రాయనపాడు రైల్వే స్టేషన్‌లో గోల్కొండ, శాతవాహన రైళ్లకు స్టాప్ ఏర్పాటు చేయడం వల్ల, మైలవరం, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ మరియు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కొంత భాగం వంటి ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. విజయవాడ ప్రధాన స్టేషన్‌లో రద్దీని నివారించడానికి ఈ రెండు రైళ్ళను రాయనపాడులో నిలపాలన్నారు. రైల్వే శాఖ అధికారులు తక్షణమే ఆయా సమస్యలపై స్పందించాలని ఎమ్మెల్యే వసంత కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ ఉన్నతాధికారులతో పాటు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ,జిల్లా ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో 100వ రాకెట్ ప్రయోగం సక్సెస్

మొదటిపేజీ తరువాయి

ఎన్‌వీఎస్ - 02 ఉపగ్రహం.. ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. భౌగోళిక, వైమానిక, సముద్ర నావిగేషన్ కోసం ఈ ప్రయోగం ఉపయోగపడనుంది. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ ఆధారిత సేవలు అందించనుంది. అలాగే, ఉపగ్రహాల కక్ష్య నిర్ధారణకు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ఆధారిత అప్లికేషన్లకు ఈ ఉపగ్రహపు నావిగేషన్ వాడుకోవచ్చు. భారత నావిగేషన్ వ్యవస్థ నావిక్ సిరీస్‌లోని ఈ రెండో ఉపగ్రహం కచ్చితమైన పొజిషన్, వేగం, టైమింగ్‌తో భారత ఉపఖండం అవతల 1500 కి.మీ పరిధి వరకూ యూజర్లకు కచ్చితమైన నావిగేషన్ అందిస్తుంది.ఇస్రో వందో ప్రయోగం సక్సెస్ కావడంపై ఛైర్మన్ నారాయణన్ హర్షం వ్యక్తం చేశారు. శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది చేపట్టిన తొలి ప్రయోగం విజయవంతమైందని చెప్పారు. నావిగేషన్ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలో ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. 'ఈ వందో ప్రయోగం మైలురాయిగా నిలుస్తుంది. ఎన్‌వీఎస్ - 02 ఉపగ్రహం పదేళ్ల పాటు సేవలందిస్తుంది. ఇప్పటివరకూ 6 జనరేషన్ల లాంచ్ వెహికల్స్ అభివృద్ధి చేశాం. 1979లో అబ్దుల్ కలాం నేతృత్వంలో తొలి లాంచ్ వెహికల్ ప్రయోగం జరిగింది. ఇప్పటివరకూ శ్రీహరికోట వేదికగా 100 ప్రయోగాలు జరిగాయి. 100 ప్రయోగాల్లో 548 శాటిలైట్లను నిర్ణీత కక్ష్యలోకి విజయవంతంగా పంపాం. 3 చంద్రయాన్, మాస్ ఆర్బిటర్, ఆదిత్య, ఎస్ఆర్ఈ మిషన్లు చేపట్టాం.' అని నారాయణన్ వివరించారు.

## టీడీపీ నాయకులు పెదర్ల శివనాగేశ్వరరావు మృతి
### కుటుంబ సభ్యులను పరామర్శించి ఎమ్మెల్యే వసంత!



ప్రజాభూమి ప్రతినిధి, జి.కొండూరు

ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పెదర్ల శివ నాగేశ్వరరావు ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం ఉదయం గుంటుపల్లి గ్రామంలోని శివనాగేశ్వరరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పుష్పములు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఎన్డీఏ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో సింహమా నవ్వులపాలవ్వకే..

మొదటిపేజీ తరువాయి

మారుతున్న కాలం,పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం సమాజ శ్రేయస్సు కోసమా లేక వినాశనానికా అన్నది అర్థం కానీ పరిస్థితి ఏర్పడింది. సమాజంలో ప్రజలకు రక్షణ కల్పించి ప్రజల దన మాన ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. అలాంటి వారే ప్రజల దన మాన ప్రాణాలను హరించే విదంగా ప్రవర్తిస్తున్న తీరు ఉండటమ నేడి ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం అని చెప్పాల్సిందే.అసలు ఈ వ్యవస్థ ఎందుకిలా దిగజారి పోయిందో అర్థం కావడం లేదు. గతంలో చదువు విజ్ఞానం తక్కువ ఉన్నప్పుడే పోలీసింగ్ పై ఇంత ప్రచారం జరగలేదు.నాడు ఇలాంటి దురదృష్టకర సంఘటన లు ఉన్నా ఈ స్థాయిలో ఉండేవి కాదు.నేడు ప్రజలు కూడా తెలివి మీరి పోయారు..ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నారు.ప్రభుత్వాలు కూడా పోలీసులతో ఫ్రెండ్లీ అని ఇలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నా కూడా విజ్ఞానం కలిగిన వారే జ్ఞానం లేకుండా ప్రవర్తిస్తున్న తీరు చూసై పరువుపోతుంది. నడిరేయి జాములో ఇప్పటికి పోలీసు సైరన్ విన్న పోలీసు డ్రెస్ చూసిన జడవడం కొంత భాగమైతే కొంత భరోసాతో ఉండటం సహజం అలాంటి పోలీసు నడిబజారులో దోషిగా నిలబడుతూ నవ్వులపాలు అయ్యే విదంగా ప్రవర్తిస్తున్న తీరే ప్రమాదకరంగా మారుతోంది. ఖాఖీ అంటే కంటికి రెప్పలా కాపాడతారని అనుకుంటే కనీస మర్యాద కేసుల పట్ల అలసత్వం ఏ కేసు ఎలా ముగించాలి. ఏ కేసులో ఎలా ఇరికించాలో ఆలోచిస్తున్న వైనం చూసై ఇది నయవంచన కాదా అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. మారుమూల ప్రాంతాల్లో కొంత కఠినత్వం ఉండాల్సిందే తప్పదు ఎందుకంటే అక్కడి ప్రజల జీవన విధానాలను అనుసరించి.కానీ పట్టణ ప్రాంతాల్లో కూడా చైతన్య వంతులైన ప్రజల తో కూడా ఎలా వ్యవహరించాలో కూడా ఆలోచన లేని అహంకార స్తితిలో ఉన్నారంటే వారిని ఏమని నిందించాలో పోలీసులే ఆలోచన చేయాలి. మచ్చుకకు కొన్ని సంఘటనలు చూస్తే మాజీ ముఖ్యమంత్రుల సామ్రాజ్యం ఆయిన పులివెందుల లో ఒక బాధితుడు స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ తీరును నిరసిస్తూ పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తిరువూరు నియోజకవర్గ పరిధిలో ఏకంగా స్థానిక ఎమ్మెల్యే ఎస్ ఐ తీరుపై ధర్నా చేస్తా నని హెచ్చరించడం జరిగింది. ఇక పలు వివాదాలకు నిలయమైన బెజవాడ పట్టణంలో శాంతి భద్రతల విషయంలో అహర్నిశలు కృషి చేస్తూ అల్లరి ఆకతాయిలపై ఉక్కుపాదం మోపుతున్న నగర పోలీస్ కమిషనర్ రాజ శేఖర్ బాబు పర్యవేక్షణ లో ఉన్న పలు స్టేషన్లు వివాదాలకు నిలయంగా మారుతుంటే కమిషనర్ ఆలోచన వీరికి పట్టదా లేక ఆయనంటే చిన్న చూపా అన్నది ఆయా స్టేషన్స్ తీరు చూసై అనుమానం కలుగుతోంది. నగర కమిషనరేట్ పరిధిలో మాచవరం స్టేషన్ పై కూటమి ప్రభుత్వం వచ్చాక పలు ఆరోపణలు రావడం జరిగింది. అక్కడి సీఐ వ్యవహారం పలు వివాదాలకు దారి తీస్తోంది. ఓ మహిళ కానిస్టేబుల్ తో మాట్లాడిన తీరు తో ఆమె సూసైడ్ చేసుకోబోయి ప్రాణాలతో బైట పడ్డ సంఘటన చోటు చేసుకుంది. ఆ తరువాత స్పా సెంటర్ల విషయంలో పలు ఆరోపణలు చోటు చేసుకున్నాయి. అదే విదంగా భవానిపురం స్టేషన్ లో ఒకటి కాదు రెండు కాదు దాదాపు ఏడు కేసులు పైగా నమోదయ్యి పలు వివాదాలకు మారి స్వయానా నగర సీపీ భారీ స్థాయిలో హెచ్చరికలు చేసిన మారక సోషియల్ వేదికగా కుటుంబాల లోని మహిళలను కూడా కించపరిచేలా ,పలు రకాల ఆసభ్యకర విధానాలకు పాల్పడిన టీమ్ పై నేరుగా ,స్పందన లో పిర్యాదులిస్తే ఆ అధికారి స్పందన ఆఫ్ ది రికార్డ్ కి అసల రూపానికి ఎంత తేడా ఉందంటే సమాజం సిగ్గుతో తలదించుకునే స్థాయికి చేరుకొంది. పైగా సమస్య ని ఎంత తేలిగ్గా తీసుకున్నారో తెలిస్తే పోలీసు వ్యవస్థ ఉన్న నమ్మకం దిగజారి పోయేలా ఉంది.ఇక భవనిపురం పోలీసు స్టేషన్ లో ఓ ఎస్ ఐ తీరు చిత్ర విచిత్రంగా ఉంది.సీఐ తీరు చూస్తే భేష్ గా ఉంటుంది.ఒక మహిళ పై సోషియల్ మీడియా వేదికగా అసభ్యకరంగా ప్రవర్తించి ఆమె కుటుంబ విలువలు తన మానసిక స్థితిని దెబ్బతీసే విదంగా ప్రవర్తించిన విధానం పై సీఐ స్పందించి న తీరుకి ఎస్ ఐ తీరుకి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేసు పూర్తి స్థాయిలో విచారణ చేయడానికి వచ్చిన ఇబ్బంది ఏమిటో తెలియదు కానీ ఒక నేరం అనేది సరదా కోసం జరగదు గా...ఒక నేరం జరిగితే దాని ముందు వెనుక అనేక కారణాలు ఉంటాయన్న కనీస అవగాహన లేకనా లేక నిర్లక్ష్యమో తెలియడం లేదు. ఇక ఇప్పటికే దేశం మొత్తం పేరు గాంచి న ఇబ్రహీంపట్నం ఎస్ ఐ తీరు చెప్ప నక్కర్లేదు. డీసీపీ సీపీ లు మందలించిన హెచ్చరించిన ,సూచించిన కూడా తన తీరు తనదే అన్నట్టుగా ఉంది.దీనితో స్వయానా అక్కడి ఎస్ ఐ పై ఏకంగా స్పందన లో పిర్యాదు చేయగా ఆయనకు మద్దతుగా అదే స్టేషన్ లో కేసులు నమోదు కాబడి విచారణ లో ఉన్న కొంత మంది కేసుల రాజీ కొట్టి వేత కోసం నీతి నిజాయితీ అంటూ పెద్ద పెద్ద గా స్పందిస్తూ సపోర్ట్ గా రావడం చూస్తే చచ్చిపోతుంది ఈ సమాజం. ఇలాంటి సంఘటన లు చూస్తే కేవలము కొంతమంది కింది స్థాయి అధికారుల నిర్లక్ష్యం అవినీతి ఆలసత్వం అవివేకం అజ్ఞానపు పనులతో నెరమయ సంఘటన లు చోటు చేసుకుంటుండం నిజమే కదా అన్న మీమాంసకు దారితీస్తుంది. సగటు మనిషికి ఏదయినా సమస్య వస్తే స్టేషన్ కు వస్తే ఆ సమస్యకు వీలైనంత వరకు పరిస్కారం చూపితే కొన్ని నేరాలు అదుపులోకి వస్తాయి. సగటు మనిషి ఆవేదనలో అర్థం ఉందా లేదా అన్నది ఆ మనిషి ఇచ్చిన పిర్యాదు లో నిజ నిజాలు ఉన్నాయా లేదా అన్నది విచారణ జరిపితే సమస్య పరిష్కారానికి దోహదపడుతుంది. రాజకీయ, డబ్బున్న వారి పట్ల ఉన్న మక్కువ సామాన్య ప్రజల పట్ల ఉంటే సమాజము కూడా చక్కగా ఉంటుంది.అందుకే గా సీపీ స్థాయిలో స్పందన నిర్వహించేది. కింది స్థాయిలో న్యాయం అన్నది దొరకదు అన్నప్పుడే పై స్థాయి ఆపై న్యాయ స్థానాలను ఆశ్రయించేది. ఇప్పటికయిన పోలీసు వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాల్సిన కింది స్థాయి అధికారులు తమ బాధ్యత సక్రమంగా నిర్వర్తిస్తే ప్రజలు పలు పలు నేరాలకు దూరంగా ఉంటారని చెప్పాలి.

## ఖాకీ చొక్కాలు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

అనంతపురం జిల్లాలో లా అండర్ ఆర్డర్ (శాంతి భద్రతలు) పూర్తిగా క్షీణించిందని, జిల్లాలోని బ్యూరోక్రాట్లు దిష్టిబొమ్మల్లా మారారని, ముఖ్యంగా పోలీస్ శాఖ ఉన్నతాధికారులు అసలు ఉన్నట్లా? లేనట్లా? వారు కళ్ళు చెవులు మూసుకున్నారని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామి రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ''ప్రజాప్రతినిధులుగా పని చేసిన వాళ్లు (ప్రస్తుత ప్రతిపక్ష పార్టీ నేతలు) నియోజకవర్గానికి పోతానంటే పోనీయరు.. తమను అడ్డుకుంటున్నారంటూ ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళితే.. రివర్స్ కేసులు పెడతారు. నాన్బెలబుల్ సెక్షన్లు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్‌స్టేషన్లలోనే కొడతారు. మీడియాలో కథనాలు వస్తే రైలు పట్టాలపై పండపెడతామంటూ బహిరంగంగా వార్నింగ్ ఇస్తారు'' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిరంకుశత్వ విధానాలపై ధ్వజమెత్తారు. ''కూటమి అధికారంలోకి వచ్చాక అనంతపురం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పరిస్థితులు ఉన్నాయి. పోలీసు, రెవెన్యూ శాఖలు నిర్వీర్యం అయ్యాయి. కలెక్టర్, ఎస్పీ, డీఐజీలు చేతగాని వాళ్లలా.. ఏమీ చేయలేని పరిస్థితిలోకి వెళ్లారు. మేం నిమిత్తమాత్రులం అని వాళ్లు చెప్పకనే వారి చర్యల ద్వారా అర్థమవుతోంది. అధికారం అనే ఆయుధంతో టీడీపీ నాయకులు ముందుకెళ్తున్నారు. మేం ఏది చెప్తే అదే శాసనం అంటూ వ్యవహరిస్తున్నారు. వాళ్లను పోలీసులు కంట్రోల్ చేయలేకపోతున్నారు. జిల్లా కేంద్రంలో తరచూ ఏదో ఒక ఘటన జరుగుతోంది. మేం ముందు నుంచి హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఆస్తులు అమ్మాలన్నా.. కొనాలన్నా.. చివరకు అన్నదమ్ముల ఆస్తులు భాగాలు పంచుకోవాలన్నా టీడీపీ నేతల పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. జిల్లాలో పరిస్థితులను ఇదివరకు కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండాపోతోంది. ఫలానా వ్యక్తి మేం చెబితేనే గ్రామాల్లో ఉండాలనే పరిస్థితిని టీడీపీ నాయకులు తెచ్చారు. వాళ్లు ఉండమంటే ఉండాలి.. లేదంటే లేదా? అన్యాయం జరిగి పోలీస్‌స్టేషన్లకు వెళితే కేసులు రిజిస్టర్ కావడంలేదు. ఒక వేళ చేసినా.. టీడీపీ నాయకులను కూడా పోలీసులే పిలిపించుకుని కౌంటర్ కేసులు పెట్టిస్తున్నారు. పోలీసులు బాధితులపై నాన్‌బెయిలబుల్ కేసులు.. టీడీపీ వాళ్లపై బెయిలబుల్ సెక్షన్లు పెడుతున్నారు. డీఎస్పీ, సీఐ స్థాయి వ్యక్తులే కొద్ది రోజులు ఊరు విడిచివెళ్లాలని వైసీపీ నాయకులు, కార్యకర్తలకు చెబుతున్న పరిస్థితి జిల్లాలో నెలకొని ఉంది.

చివరకు అధికార పార్టీ నేతలకు వ్యతిరేకంగా వార్తలు ప్రచురించినా, ప్రసారం చేసినా రైలు పట్టాలపై పడుకోబెడతామంటూ గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రజా ప్రజా ప్రతినిధి హెచ్చరిస్తున్నారు. అయినా పోలీసులు చేతగాని దద్దమ్మల్లా కళ్లు, చెవులు మూసుకున్నారు. జిల్లా కేంద్రంలో కానిస్టేబుళ్లే ప్రజలపై దాడులు చేస్తున్నారు. బెదిరింపులకు దిగుతున్నారు. గుంతకల్లు మండలంలోని చింతలాంపల్లిలో ఇటీవల స్థల వివాదం జరిగింది. గతంలో దాడులు జరిగాక ఐదుగురు బాధితులు అనంతపురంలో చికిత్స తీసుకున్నారు. ఆ తర్వాత కౌంటర్ కేసులు పడ్డాయి. రెండ్రోజుల క్రితం మళ్లీ గొడవ జరిగింది. దెబ్బలు తిని ఫిర్యాదు ఇవ్వడానికి పోలీస్ స్టేషన్‌కు వెళితే అక్కడి కానిస్టేబుల్ కిశోర్, జాఫర్‌లు బాధితుడి దుస్తులు తొలగించి డ్రాయర్‌పై నిలబెట్టి ఇష్టారాజ్యంగా కొట్టారు. అతడు భయంతో పరుగుతీసి రోడ్డు మీదకు వచ్చాడు. ఆ తర్వాత వైసీపీ నాయకులు వెళ్లి మాట్లాడితే వారిపై కూడా దుర్భాషలాడారు. ఇంత జరుగుతుంటే ఎస్పీ, డీఐజీ ఏం చేస్తున్నారు? పోలీసులకు మీరు బాస్‌లా? లేక ఆ నియోజకవర్గాల్లోని ప్రజాప్రతినిధులా?" అంటూ వ్యాఖ్యానించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ, పోలీసులకు అధికార పార్టీ నేతలపై అంత మోజుంటే ఖాకీ బట్టలు తీసేసి పచ్చ చొక్కాలు వేసుకోండి. ఐపీఎస్‌లు చట్టానికి అనుగుణంగా పని చేయండి. అధికార పార్టీ నేతలు భయభ్రాంతులకు గురి చేస్తుంటే మీరు విననట్టు.. మీ నోళ్లు మూగబోయినట్లు.. మీ చేతులు కట్టేసినట్లు ఎందుకున్నారు? ప్రజాస్వామ్యంపై మాకు నమ్మకం ఉంది. మళ్లీ అధికారంలోకి వస్తే మీ కథ చూస్తామని అందరిలా చెప్పలేను. అధికారం ఉన్నా, లేకపోయినా అందరికీ సమానమైన హక్కులు ఉంటాయి. రాజ్యాంగ రక్షణ ఉంటుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తాం. శాంతిభద్రతల విషయంలో పరిస్థితి ఇలాగే ఉంటే మీ కార్యాలయాల వద్దకే వచ్చి మీ బాధ్యతను గుర్తు చేస్తాం'' అని అనంత వెంకట్రామిరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సాకే చంద్రశేఖర్, ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణ సంబంధమైన వనరలుని పరిరక్షించండి

ప్రజా భూమి పలాస:

ప్రజల ఆస్తులు డి పట్టా మార్పిడిపలాస ఆర్డిఓ ఎం ఆర్ ఓ, కార్యాలయాలలో విన్నవించిన పలాస జనసేన నాయకులుగత హయాంలో ప్రభుత్వ ఆస్తుల పై అనేక ఆక్రమణలు జరిగాయి అని సాక్షాత్తు ఎమ్మెల్యే గౌతు శిరీషా స్వయంగా భూ అక్రమాలు మరియు ప్రభుత్వ ఆస్తులను కొంతమంది ఆక్రమణదారుల దుర్వినియోగంపై తన ఆందోళనను కొన్నాళ్ల కృతం వ్యక్తం చేశారు అని అధుకారులకి గుర్తు చేస్తు ఎం ఆర్ ఓ మరియు ఆర్ డి ఓ సీసీ గారిని కలిసి ప్రభుత్వ ,పరివర్ణ ,చెరువులు కొండలు పరిరక్షణ మరియు ఇప్పటికే ఆక్రమణకు గురయ్యాయిన వాటినీ స్వాధీనపర్చుడం పై కరియాచరణ వంటి విషయాలు పై పలాస జనసేన నాయకులు రెవెన్యూ అధికారులతో చర్చించాడం జరిగింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆక్రమణలు తగ్గుముఖం పట్టాయి కానీ గత పాలనలో జరిగిన ఆక్రమణలను అధికారులు పట్టించుకోకపోవడం ఇప్పుడు సాగటు ప్రజానీకానికి ఆందోళన కలిగిస్తోంది అని మరియు ఎమ్మెల్యే గారు కూడా ఈ విషయంలో సంబంధిత అధికారులతో కొన్ని సార్లు చర్చించి తాగు చరియలు తీసు కోవాలి అని చెప్పిన ఇప్పటికి అక్రమాలను స్వాదినపర్చే కార్యరూపం అధికారులు దాల్చలేదు అని



పలాస అభివృద్ధి కొరకు కుటమి ప్రభుత్వం ఇస్తున సహకారం కొత్త అభివృద్ధి సంస్థలు పెట్టాలి అంటే స్థల కేటాయింపు సమస్యలు తల్లెత్తైయే పరిస్థితి రాకుండా ప్రభుత్వ ఆస్తులు పరిరక్షణ అవసరం అని అదేవిధాంగా మందస మండల పరిసరలలో కొన్ని గుర్తించిన స్థలాల్లో రాత్రి వేళల్లో కొందరు అక్రమ కంకర తవ్వకాలు జరుగుతున్నాయని, పర్యావరణ పరిరక్షణకు కంకర తవ్వకాలు పై కుడా రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని జనసేన పార్టీ నాయకులు హరీష్ కుమార్ శ్రీకాంత్ మరియు కృష్ణారావు ఎం ఆర్ ఓ మరియు ఆర్ డి ఓ సి సి కి కలిసి కోరారు.

## నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లో సురక్ష కమిటీలు ఏర్పాటు

### సీఐ దాడి చంద్రశేఖర్ పిలుపు!

ప్రజాభూమి ప్రతినిధి బి.నాగేశ్వరరావు
జి.కొండూరు

ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో...గ్రామంలోని యువకులతో, రైతులతో,టీచర్లతో పలు వర్గాల వారితో గ్రామాల్లో నేరాలను నియంత్రించేటందుకు, ఎలాంటి చర్యలు తీసుకోవాలో? గ్రామ ప్రజల సమక్షంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి చంద్రశేఖర్ వివరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ,గవర్నమెంట్,గ్రామాల్లో అసాంఘిక కార్యక్రమాలను నియంత్రించే టందుకు, నేరాలను తగ్గించే టందుకు సురక్ష





కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ సురక్ష కమిటీలలో..యువకులు,ఎన్నారైలు, మైనార్టీ నాయకులు అలాగే ఎస్సీ,ఎస్టీ చెందిన నాయకులు ఎన్జీవోస్, రిటైర్డ్ పోలీసు,లాయర్లు తదితరుల 12 మంది ప్రజల భాగస్వామ్యంతో సురక్ష కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుండి మైలవరం నియోజకవర్గంలో ప్రతిరోజు అన్ని గ్రామాల్లో సురక్ష కమిటీల గురించి సదస్సులను ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ రోజు గ్రామాల్లో సీసీ కెమెరాలు లేని చోట, అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని చట్టం దృష్టికి రాకుండా, అనేకమంది నేరాలు ఘోరాలు చేస్తున్నారని వాటిని నియంత్రించే టందుకు ఈ 12 మంది సభ్యులతో నేరాల నియంత్రణకు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఎక్కడైనా ఆకతాయిలు... విద్యార్థినిలను వేధించిన దొంగతనాలు జరిగిన ఎలాంటి నేరాలకు ఎవరైనా పాల్పడిన,ఈ సభ్యులు ఇంటిలిజెన్స్ విధానంతో పరిశోధన చట్టానికి అప్పగించడం జరుగుతుందని, ప్రజలకు సిఐ దాడి చంద్రశేఖర్ వివరించారు. ఈ సందర్భంగానే ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈ కమిటీలకు అందరూ సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువకులు రైతులు గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతా నియమాలు పాటించండి క్షేమంగా ఇంటికి చేరండి

ప్రజా భూమి ముద్దనూరు



వాహన చోధకులు రహదారుల నియమాలను పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాను సారం బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణము నుండి పాత బస్టాండు వరకు అలాగే నాలుగు రోడ్ల కూడలి వరకు హెల్మెట్ పోలీసులు ధరించి ర్యాలీ నిర్వహించి ప్రచార ద్వారా వాహన చోదకులకు అవగాహన కల్పించారు.

## కుంభ మేళా తొక్కిసలాట బాధాకరం
### - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళా లో చోటు చేసుకున్న తొక్కిసలాట బాధాకరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి రవిశంకర్ మాట్లాడుతూ ఈ సంఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో మరణించారని తెలిసి ఆవేదనకు గురయ్యానని చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కుంభ మేళా కు వెళ్ళే భక్తులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మహా కుంభ సంఘం ఘాట్ వద్ద విపరీతంగా జనం రద్దీతో క్యూలైన్లు లో ఉన్న సమయంలో ఒక్కసారిగా తోపులాట జరగడంతో బారికేడ్లు విరగడంతో ఈ సంఘటన జరగడం బాధాకరమని అన్నారు. కావున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జనసేన కార్యకర్తలు నాగమల్లికార్జున, మహేష్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చిరుద్యోగులను భయ భ్రాంతులకు గురి చేయొద్దు
### - ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత కి వినతిపత్రం

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక రాజకీయ నేతల మాటలు విని చిరుద్యోగులను భయ భ్రాంతులకు గురి చేయొద్దని ఏపి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు మంజుల సూచించారు. బుధవారం ఏఐటియూసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కెసి.బాదుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, అంగన్వాడీ జిల్లా నాయకురాలు భవానమ్మ లతో కలిసి ఐసిడిఎస్ వేంపల్లె ప్రాజెక్టు సిడిపిఓ వి.సునీత కీ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిరుద్యోగులను బెదరించడం, బలవంతంగా అధికారులతో నోటీసులు ఇచ్చి తొలగిస్తామనే విధానాన్ని స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే, వారికి అనుకూలంగా నియమించాలనే ఆలోచన మానుకోవాలని కోరారు. వీరి మాటలు విని చిరుద్యోగుల కడుపు కొట్టడం సమంజసం కాదన్నారు.

## మైనార్టీ నేతకు ఘన సన్మానం
**- ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి**

**- మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా**

ప్రజాభూమి, వేంపల్లె



వైఎస్ఆర్సీపి మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషాకీ ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బుధవారం ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల విడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఆర్జేడీ రవి ఆధ్వర్యంలో మైనారిటీ ప్రధాన కార్యదర్శి నిసార్ బాషా కీ శాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుపై ఆశక్తి కనబరచి తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. తల్లిదండ్రుల ఆశయాలను, ఆకాంక్షలను తమ విలువైన విద్యతో నెరవేర్చాలని, అధ్యాపకులు చెప్పిన బోధనలు అర్థం చేసుకుని, అందుకు అనుగుణంగా ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వారి సొంత ఖర్చులతో ఆటో, ఫ్లెక్సీలతో మైక్ లో ప్రజలకు రోడ్డు ప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టాలని మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని అతివేగం పనికిరాదని సూచించారు. మీరు వాహనాలలో బయలుదేరేటప్పుడు ఒక్కసారి మీ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని ఒకరికి ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబమంతా బాధ పడతారని ఆ బాధను జీవితాంతం అనుభవించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీతో అడ్డకాగి చిదంబరంతో చీకటి ఒప్పందం చేసుకుని రాష్ట్ర విభజనకు ముఖ్య కారకుడు చంద్రబాబు నాయుడు కాదా...

**రైతు రుణమాఫీ చేస్తారని హామీ ఇచ్చి ప్రజలు మోసం చేయడం తప్పు కదా....**

**ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా రాత్రికి రాత్రి విజయవాడ వచ్చిన చంద్రబాబు కాదా....సబ్ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వ్యక్తి చంద్రబాబు కాదా...**

**శ్రీలంక పరిస్థితికి రాష్ట్రం ఎంతో దూరం లేదని 22 ఏప్రిల్ లో చంద్రబాబు ప్రయత్నం చేయలేదా..**

**ప్రశ్నలకు వర్షం కురిపించిన తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ. విమర్శలు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా వై.సి.పి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ విమర్శించారు.

1994- 99 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోటివరాలు ప్రకటించారు.కాంగ్రెస్ తో అంటకాగి చిదంబరంతో చీకటి ఒప్పందం చేసుకుని రాష్ట్ర విభజనకు ముఖ్య కారకుడు అయ్యారు ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు అమలు చేయలేమని తెలిసి అనేక వాగ్దానాలను 2014లో ఇచ్చారు చంద్రబాబు.

రైతు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారు.మహిళలను మోసగించిన నేపథ్యం చంద్రబాబుది ఓటుకు నోటు కేసులో ముద్దాయిగా రాత్రికి రాత్రి విజయవాడ వచ్చేసారు. స్వప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిన వ్యక్తి చంద్రబాబు.శ్రీలంక పరిస్థితికి రాష్ట్రం ఎంతో దూరం లేదని 2022 ఏప్రిల్ లో చంద్రబాబు ప్రకటన చేశారు.



ఎటువంటి పరిస్థితులను ఉన్నా, ఇచ్చిన హామీలను వైయస్ జగన్ అమలు చేశారు ఆదాయం తగ్గిపోయినా కరోనా పరిస్థితిని ఎదుర్కొని ప్రజలకు భరోసా వచ్చినాయకుడు వైఎస్ జగన్ మాత్రమే ఆఖరికి వాలంటీర్లను కూడా చంద్రబాబు మోసం చేశారు

ఎన్నికలకు ముందు పదివేల రూపాయల వేతనం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక వాలంటరీ వ్యవస్థను ఎత్తివేశారు.సంపద న సృష్టించి సూపర్ సిక్స్ అమలు చేస్తామన్న చంద్రబాబు ఇప్పుడెందుకు చతికిల పడ్డారువైయస్ జగన్ రాష్ట్రానికి 17 మెడికల్ కళాశాల రాష్ట్రానికి తీసుకొస్తే వాటిని వద్దని చెప్పిన ముఖ్యమంత్రి మీరు...750 మెడికల్ సీట్లు రాష్ట్రానికి రాకుండా చేశారు విద్యార్థులకు పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడితే విమర్శలు చేశారు...ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బీ ఆర్ నాయుడు, పవన్ కళ్యాణ్, ఈనాడుకు మినహాయించి ఎవరికి మంచి జరగలేదు ....గడచిన ఏడు నెలల్లో చంద్రబాబు 73 వేల 630 కోట్లు తప్పులు చేశారు గత ప్రభుత్వ అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు ఎందుకు చెప్పారు... మీ తీరుతో ప్రజాస్వామ్యం పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసం తగ్గిపోతుంది..రాష్ట్ర ప్రజలను మూడుసార్లు విజయవంతంగా మోసం చేసిన నాయకుడు చంద్రబాబే...


తూర్పుగోదావరి జిల్లా...తల్లికి వందనం, ఫీజు రియంబర్స్మెంట్ ,రైతులకు పెట్టుబడి సహాయం పెట్టుబడి ఇవ్వకుండా అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారు...మెగా డీఎస్సీ ప్రకటిస్తానని చెప్పారు ఇప్పుడు దాకా ఎందుకు జరగలేదుప్రశ్నిస్తానని రాజకీయాల్లోకి వచ్చిన పవన్ కళ్యాణ్ ఎందుకు ఈ విషయాల్లో మౌనంగా ఉన్నారు..ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ ప్రశ్నించకపోతే ప్రజల వద్ద కచ్చితంగా నమ్మకం కోల్పోతారు రాష్ట్ర ఆదాయం కూడా సిఎంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సమయంలోనే పెరిగింది ప్రజలు మీరు చెప్పిన హామీలు అమలు చేస్తారని ఎదురు చూస్తున్నారు .వాటిపై దృష్టి పెట్టండి.పవన్ కళ్యాణ్ స్పందించాలి. లేదంటే చంద్రబాబు మాయలో పడి మీరు మోసపోయినట్టే. పదిహేను శాతం వృద్ధిరేటు దాటిన తర్వాత సూపర్ సిక్స్ అమలు చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో సాధ్యం కాదని స్పష్టమవుతోంది.

పోలవరం ,అమరావతి చంద్రబాబు అభివృద్ధికి ఉపయోగపడుతున్నాయి. చంద్రబాబు ఆస్తులు విలువ పెరుగుతుంది మినహా ప్రజలకు ఒరుగుతున్నది ఏమీ లేదు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో భూములు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచుతున్నారు .మీ వాళ్ళు భూములు కొనుగోలు చేసినందుకు మీ స్వార్థం కోసం అమరావతిలో భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచకపోవడం అన్యాయం కదా అన్నారు. కాపులను బీసీల్లో చేరుస్తామని చెప్పింది ఎవరు ఖజానా 100 కోట్లు ఉన్న సమయంలోనే నవరత్న పథకాలను వైయస్ జగన్ అద్భుతంగా అమలు చేశారు 7000 కోట్లు రూపాయలతో ఖజానా

మీ చేతిలో పెడితే ఏం చేశారు..చంద్రబాబు పేదల ద్వేషి ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారు.

## చొల్లంగి లో ఘనంగా పుష్య కృష్ణ అమావాస్యను మహా పర్వదినం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



పుష్య కృష్ణ అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. తూర్పు గోదావరి జిల్లా కాకినాడకు దక్షిణంగా యానాం రోడ్డు మీద మూడు మైళ్ళ దూరాన 'చొల్లంగి' అనే గ్రామం ఉంది. గోదావరి ఏడు పాయలలో ఒకటైన 'తుల్యభాగ' ఇక్కడ సముద్రంలో కలుస్తుంది.ఈ రోజు ఇక్కడ గోదావరి నదీ స్నానం అత్యంత పవిత్రమైనదని చెప్తారు.

"ఆద్యాతు గౌతమీ గంగా పశ్చాద్భాగిరధీస్మృతా తయోరేకతరా సేవ్యాగౌతమీ తత్రపావనీ "గోదావరి గంగా జలాన్ని కూడా పవిత్రం చేయగలదు. అందువలననే కాశీకి పోయిన వారు గంగా జలము తెచ్చి గోదావరిలో కలిపే ఆచార ము అనాదిగా ఆచరిస్తున్న సాంప్ర దాయమై ఉంది.జీవనదియైన గోదా వరి పాయల్లో ఒకటి సా గరాన్ని సంగమించే చోటు కావడంవల్ల చొల్లం గి సమీపాన స్నానం చేస్తే, నదిలోను, సము ద్రంలోనూ ఏకకాలం లో స్నానం చేసిన విశేష ఫలం పొందుతారు. ఈ దినా న జీవనది గోదావరి, సముద్రం లో కలిసే చోటు వద్ద స్నానమాచరించి, పితృ తర్పణం గావిస్తే వారి పితరులు 21 తరాల వారు నరక లోక యాతనల నుండి విముక్తులు కాగలరని, తత్ఫలితంగా స్వర్గ లోక%ా% స్వర్ణలోక ప్రాప్తి సిద్ధించగలదని పురాణ కథనాలు. గౌతము డు కొని తెచ్చిన గోదావరి జలాలను ఏడుగురు ఋషులు ఏడు పాయలుగా తీసుకొనిపోయి ఏడు స్థలాలలో సంగమించే విధంగా చేశారు. గౌతముడు స్వయంగా కొనిపోయిన శాఖ "గౌతమి" నామాంకితయై గోదావరి అగ్రము వద్ద మాసా నితిప్ప చోట సముద్రంలో కలుస్తుంది. తుల్యుడు, ఆత్రేయుడు, భరద్వాజుడు, కౌశికు డు, జమదగ్ని వసిష్ఠుడు ఆరుగురు ఋషులు కొనిపోయిన శాఖలు వారివారి పేర్లతో పరమగు తున్నాయి. తుల్యుడు కొనిపోయిన శాఖ చొల్లంగి చెంత, ఆత్రేయ శాఖ కోరంగి సమీపాన, భరద్వాజ భైరవ-పాలెం/తీర్థాల మొండి వద్ద, కౌశిక నత్తల నడక సమీపాన, జమదగ్ని కుండలేశ్వరం వద్ద, వశిష్ఠ అంతర్వేది వద్ద సముద్రంలో కలుస్తున్నాయి.

"రేవా తీరే తప: కుర్యాత్ మరణం జాహ్నవి తటేదానం దద్యాత్ కురుక్షేత్రే గౌతమీ మ్యాంత్రిత యం పరం""రేవా నది తీరాన తపస్సు చేస్తే ముక్తి. గంగా తీరాన మరణం ముక్తి. కురుక్షేత్రంలో దానం ముక్తి. గోదావరిలో స్నానం చేస్తే ఈ మూడు పుణ్యాలు లభిస్తాయి." అని పై శ్లోకానికి అర్థం.గోదావరి నదీమ తల్లి వల్ల మూడు వరాలు ప్రాప్తిస్తాయి కనుక ఏడు స్థలాలకు వెళ్ళి స్నానాలు ఆచరించి రావడాన్ని 'సప్త గోదావరుల సాగర సంగమ యాత్ర" లేదా "సప్త సాగర యాత్ర" అం టారు. సంతానం, తదితర కోరికలు ఈడేర డానికి సప్తసాగర యాత్ర చేయడం సంప్రదాయ సిద్ధం గా వస్తున్నది. సప్త సాగర యాత్ర పుష్య బహుళ అమావాస్య నాడు చొల్లంగి స్నానంతో ప్రారంభం అవుతుంది.ఏడు తావులు చూసుకుని, ప్రాయ కంగా మాఘ శుక్ల ఏకాదశి నాటి కి వశిష్టా సాగర సంగమ స్థానమైన "అంతర్వేది చేర తారు. ఆ దినం అక్కడ గొప్ప తీర్థం. ఆ ఏకాదశి ని ఆ ప్రాంతంలో "అంతర్వేది ఏకాదశి" అని పిలవడం పరిపాటి. ఇలా సప్త సాగర యాత్రకు ఆది, తుది దినాలు పర్వదినాలుగా పరిగణింపబడతాయి. చొల్లంగి అమావాస్య అనే పేరు రావడానికి మహత్తు గల చొల్లంగికి ప్రసిద్ధి, తుల్యభాగ వల్ల కలుగు తున్నది.

"మహోదయ నామాలభ్య యోగ పుణ్యకాలం అమావాస్యా సోమ వాసర వ్రతమత పద్మ యోగ పుణ్యకాల"మని పేర్కొనబడింది.రవి శ్రవణ వ్యతీపాతము ఈనాడు జరిగితే అది మహోదయ యోగము, పద్మయోగ పుణ్య కాలము కలుగుతుంది. పుష్యమాసంలో వచ్చిన అమావాస్య మహోదయ అమావాస్య. అమావాస్య, ఆదివారం, శ్రవణా నక్షత్రం మూడు కలిసి వస్తే దానిని అర్థోదయ అమావాస్య అంటారు. ఈ మూడింటిలో ఏదో ఒకటి లోపించి మిగిలిన రెండు కలిస్తే దానిని మహోదయం అంటారు. పుష్య బహుళ అమావాస్య పర్వకాలం, మహత్తర దినం. పుణ్యప్రద మైనందున సమస్త దోష నివారణకై నదీ స్నానం, పితృ తర్పణం, పిండ ప్రదానం, శివాలయ అంతర్భాగమైన రావి చెట్టు ప్రదక్షిణలు, శివారాధన చేయాలని, తద్వారా సకల జాతక దోషాలు తొలగించుకోవాలని శాస్త్రం చెబుతోంది.

## రైల్వే ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల డీపీఆర్‌లను సిద్ధం చేయండి

**- ప్రజాప్రయోజనాల దృష్ట్యా సమష్టి కృషితో పనులు పూర్తిచేద్దాం**

**- జిల్లాస్థాయి సమన్వయ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రజల విస్తృత ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను సమష్టి భాగస్వామ్యంతో సత్వరం పూర్తిచేసేందుకు అవసరమైన డీపీఆర్‌లను త్వరితగతిన సిద్ధం చేయాలని, ఇప్పటికే చేపట్టిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. డివిజనల్ రైల్వే మేనేజర్ (డీఆర్ఎం) నరేంద్ర ఎ.పాటిల్ దృష్టికి తీసుకొచ్చారు.

రైల్వేతో ముడిపడిన ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు పూర్తిచేసేందుకు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్ అధ్యక్షతన డీఆర్ఎం నరేంద్ర ఎ.పాటిల్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర.. దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రెవెన్యూ, మునిసిపల్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. రైల్వేతో ముడిపడిన ఇంజనీరింగ్, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ఎస్టేట్ సెక్షన్ల అంశాలపై సమావేశం దృష్టిసారించింది. విజయవాడను ఇబ్బందిపెట్టిన వరదలు పునరావృతం కాకుండా రైల్వే భాగస్వామ్యంతో చేపట్టాల్సిన పనులు నిరాంటంకంగా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రెయిన్లలో పూడికతీత, పారిశు ద్ధ్య కార్యక్రమాలతో పాటు మ్యాన్‌హోళ్ల వద్ద తేలియాడే చెత్తాచెదారం తొలగింపు, సీసీ అప్రోచ్, ఆర్‌వోబీ/ఆర్‌యూబీల మంజూరు, నిర్మాణం, ఆక్రమణల తొలగింపు, డీపీఆర్‌ల తయారీపై కూలంకషంగా చర్చించి, తక్షణ కార్యాచరణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు.

సమావేశంలో పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రైల్వే ప్రాజెక్టులు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థల అభివృద్ధి పనులకు సంబంధించిన డీపీఆర్‌లను వెంటనే సిద్ధం చేసి, అనుమతులు సాధించేలా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. రైల్వే ప్రాజెక్టులు, శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థ, బుల్లెట్ ట్రైన్, మెట్రో లైన్ నిర్మాణం వంటి వాటిని కేంద్రం దృష్టికి తీసుకొచ్చి అనుమతులు, నిధులు మంజూరుకు తనవంతు కృషిచేసి, విజయవాడ నగరాన్ని రైల్వే హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తానని వెల్లడించారు. గుణదల వద్ద రోజుకు 180సార్లు గేటు పడుతుండటంతో ప్రజలుతీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన వంతెన పనుల పూర్తికి కృషిచేయాల్సిన అవసరముందన్నారు. గుణదల రైల్వే వంతెనకు సంబంధించిన డీపీఆర్‌ను రైల్వే బోర్డుకు సమర్పించడం జరిగిందని, వీలైనంత త్వరలో అనుమతుల మంజూరుకు కృషిచేస్తామని ఎంపీ శివనాథ్ తెలిపారు. గతంలో ఎన్నడూలేని విధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల విజయవాడ నగర ప్రజలు ముంపుబారిన పడి ఆర్థికంగా కోట్లాది రూపాయలు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. బుడమేరు ఆధునికీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న తరుణంలో వాటికి అనుగుణంగా రైల్వేకు సంబంధించిన అండర్ పాస్‌లు, ఓవర్ బ్రిడ్జ్‌లు, డ్రెయిన్లను అభివృద్ధి చేసేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు రూపొందించి చర్యలు తీసుకోవాలన్నారు. వాంబే కాలనీ ఆర్‌వోబీ నిర్మాణంతో పాటు సింగ్ నగర్ - రామకృష్ణాపురం అదనపు వెంట్ ఏర్పాటు పైనా దృష్టిపెట్టాలన్నారు. పశ్చిమలో వన్‌టౌన్ ట్రాఫిక్ కష్టాలను తొలగించడంతో పాటు సితార, చర్చి, శివాలయం వద్ద సర్కిళ్ల అభివృద్ధికీ చొరవచూపాల్సిన అవసరముందని శివనాథ్ తెలిపారు.

కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, బుడమేరు ఆధునికీకరణతో పాటు విజయవాడ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందని.. ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా నిర్మాణాలకు అనువైన వేసవిలో వివిధ అభివృద్ధి పనుల పూర్తికి స్పష్టమైన కార్యాచరణతో, సమన్వయంతో ముందుకెళ్లాల్సిన అవసరముందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం, రైల్వే అధికారుల సమన్వయంతో ప్రజావసరాలను తీర్చే ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పనులు పూర్తిచేసేందుకు కృషిచేస్తామన్నారు. అవసరం మేరకు త్వరితగతిన జాయింట్ ఇన్‌స్పెక్షన్లు నిర్వహించనున్నామని తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థకు రైల్వేశాఖ చెల్లించాల్సిన బకాయిలను చెల్లించేలా

## ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను సురక్షితంగా నడపాలి

ప్రజాభూమి,టి.నరసాపురం.



రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా టీ నర్సాపురం లో ఆటో మరియు ట్రక్ యూనియన్ వారి సమక్షంలో రవాణా శాఖ వారు రహదారి భద్రత మాసోత్సవలు నిర్వహించినారు ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్. ఎస్. ఎస్ . రంగనాయకులు మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మరియు ఏ. ఎస్ .ఐ . జయ కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్. ఎస్. రంగనాయకులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ ఇరువైపులా పాసెంజర్లను కూర్చోబెట్టుకుని ప్రయాణం చేయకూడదని మరియు మద్యం సేవించి వాహనమును నడపరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలను నడపాలని సూచించారు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటో నడపరాదని అతివేగం ప్రమాదకరమని రోడ్డు నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని సూచించారు ఏ. ఎస్. ఐ. జయ కుమార్ మాట్లాడుతూ హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ అండ్ ఓనర్స్ మరియు ట్రక్ డ్రైవర్ అండ్ ఓనర్స్ పాల్గొన్నారు.

## రావి ఆకు పైన బాలకృష్ణ చిత్రం

- విద్యార్థిని పిలిపించి అభినందించిన పలువురు
- తర్ఫీదిచ్చిన నాగేశ్వరావుకు ప్రత్యేక అభినందనలు





ప్రజాభూమి, కామవరపుకోట

విద్యార్థిని విద్యార్థులలో దాగివున్న కళ ను ప్రతిబింబం చేసే ఉపాధ్యాయులు బిరుదు గడ్డ నాగేశ్వరరావు కు ప్రత్యేక అభినందనలు తెలిపిన ప్రజానీకం. రాజకీయ నాయకులు కళాకారులు ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం రావికంపాడు హైస్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని సూరపరెడ్డి జోష్ణప్రియ, కేంద్ర ప్రభుత్వం వారిచే పద్మభూషణ్ అవార్డు పొందిన సినీ నటులు, నందమూరి బాలకృష్ణ చిత్రాన్ని రావి ఆకుపై వేసిన విషయం పత్రికల ద్వారా, వే2 న్యూస్ ద్వారా వైరల్ అవడంతో ఆ చిన్నారిని బాలకృష్ణ కార్యాలయం నుండి వారి వ్యక్తిగత సహాయ సిబ్బంది ఫోన్ చేసి అభినందనలు తెలిపియున్నారు. దెందులూరు యమ్. యల్. ఏ చింతమనేని ప్రభాకర్ నుండి అభినందనలు, వారి ద్వారా ఏలూరులో బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వారు ఏలూరు మాజీ యం.ఎల్.ఏ సినీ నిర్మాత అంబికా కృష్ణ విద్యార్థిని ఘనంగా సన్మానించారు. మాజీ జడ్. పి.టి.సి ఘంటా సుధీర్ బాబు సర్పంచ్ వేముల నాగేశ్వరరావు పలువురు అభినందనలు తెలిపియున్నారు. కళను ప్రోత్సహించిన ఉపాధ్యాయుడు బిరుదు గడ్డ నాగేశ్వరావుని అభినందనలతో ముంచెత్తారు. ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు ఉపాధ్యాయులు, గ్రామస్థులు, అభిమానులు అభినందనలు తెలిపినవారిలో ఉన్నారు.

## రేఖపల్లి ఎస్సి కాలనీ ని ఆర్ అండ్ ఆర్ లో కలపాలని పిఓ కు వినతిపత్రం.

- ఆర్ అండ్ ఆర్ కమీషనర్ తో మాట్లాడి పరిష్కరిస్తామని చెప్పిన పిఓ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్టు కాపర్ డ్యామ్ 41.15 కాంటూరు లెవల్ కు రేఖపల్లి అంబేద్కర్ కాలనీ (ఎస్ సి కాలనీ) 75 కుటుంబాలు పూర్తిగా జలమయం అవుతాయని, తక్షణమే ఆర్ అండ్ ఆర్ సర్వే నిర్వహించాలని కోరుతూ బుదవారం చింతూరు ఐటీడీఏ పిఓ అపూర్వాభారత్ కు వినతిపత్రం నీ కాలనీ వాసులు అందించారు. వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్ సి కాలనీ రేఖపల్లి రెవిన్యూ పరిధిలో గల 183, 184 నెంబర్లు గల సర్వే నెంబర్ల యందు నిర్మాణం చేయబడియున్న అట్టి ఇల్లు ప్రభుత్వం తలపెట్టిన పోలవరం ప్రాజెక్టు వద్ద కాఫర్ డ్యామ్ 41.15 కాంటూరు లేవల్ కు ఈ కాలనీ పూర్తిగా జలమయం అవుతుందనీ పీవో కు వివరించారు. అలాగే మా గ్రామం చుట్టు పై ఎగువభాగం ఐ ఎస్ ఆర్ ఎఫ్ ఆర్ సర్వే రాళ్ళు, ఐ ఎస్ పి ఎఫ్ ఆర్ ఎల్ 200 మీటర్లు పై భాగంలో కల్గియున్నయని మా గ్రామం భద్రాచలం వద్ద నీటిమట్టం 60 అడుగులు వరద వస్తే మా గ్రామం పూర్తిగా నీట మునిగిపోతుందనీ తెలిపారు. తక్షణమే ఆర్ అండ్ ఆర్ సర్వే నిర్వహించి ఎస్ సి కాలని 75 కుటుంబాలకు సర్వే నిర్వహించి మెరుగైన ప్యాకేజీ ఇప్పించి పునరావాసం కల్పించాలని తెలపగా, స్పందించిన పీవో మీ సమస్య ను పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కమిషనర్ వారికి తెలీజేసి మీ సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆ గ్రామం యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జెకెసి ట్రస్ట్ 3 వేలు వితరణ.

ప్రజాభూమి, వి.ఆర్.పురం



కూనవరం మండలంలోని పండరాజు పల్లి గ్రామానికి చెందిన పోడియం లక్ష్మి అకాల మరణం చెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. కుటుంబాన్ని ఆదుకునే నేపథ్యంలో జెకెసి ట్రస్ట్ చైర్మన్ ఆయుర్వేద వైద్యుడు జమాల్ ఖాన్ స్వయంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి, భర్త దుర్గారావుకు బుధవారం మూడు వేల రూపాయలు వితరణగా కుటుంబకు సహాయార్థం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అప్పారావు, ఉమామహేశ్వరరావు, ఎడవల్లి భాస్కర్, మండల అధ్యక్షులు బరపార్టీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో లిఫ్ట్ ఇరిగేషన్ సమస్య పరిష్కారం...

ప్రజాభూమి, కాకినాడరూరల్



కరప మండలం గొరిపూడి గ్రామంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద ట్రాన్సఫర్మర్ లో ఉన్న కాపర్ ను దుండగులు దొంగలించడం వలన గొర్రిపూడి, వేమవరం, చోల్లంగి, గురజానపల్లి గ్రామాలకు చెందిన సుమారు 4800 ఎకరాల ఆయకట్టుకు లిఫ్ట్ ఇరిగేషన్ పనిచేయకపోవడంతో పొలాలకు నీరు అందక పోవడం తో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంఘటనపై కూటమి నాయకులు, రైతులు కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం నానాజీ దృష్టికి తీసుకుని వెళ్లగా వెంటనే నాయకులను, రైతులను తన వెంట తీసుకుని కాకినాడ జిల్లా కలెక్టర్ వారిని కలిసి సమస్య తెలియచేసారు. కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పంపించి సమస్యను పరిష్కారములో భాగంగా కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు. రైతుల పొలాలకు సాగునీరు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందేలా చర్యలు చేపట్టారు. సమస్యను వెంటనే పరిష్కారించి నందుకు ఎమ్మెల్యే పంతం నానాజీ కి, జిల్లా కలెక్టర్కు రైతులు, స్థానిక నాయకులు ధన్యవాదములు తెలియచేసి, హర్షం వ్యక్తం చేసారు.

## విఆర్ పురం చేరుకున్న సిపిఎం బైక్ ర్యాలీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





పోలవరం నిర్వాసిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న బైక్ ర్యాలీ చింతూరు నుండి పోలవరం పోరాట పతాక యాత్ర బయల్దేరి, మండల పరిధిలోని చొప్పల్లి వద్ద నాయకులకు తిలకం దిద్ది పూలమాల వేసి స్వాగతం పలికారు. అక్కడే సభ ఏర్పాటు చేసి జిల్లా నాయకులు పులి సంతోష్ కుమార్ ( మండల కార్యదర్శి) అధ్యక్షతన సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని, గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం హయాంలో కేవలం ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే పరిహారం అందజేశారని, పూర్తిస్థాయిలో పరిహారం ఇవ్వకుండానే నిర్వాసితులకు అన్యాయం చేశారన్నారు. ఆపై వచ్చిన చంద్రబాబు టిడిపి ప్రభుత్వం కూడా నిర్వాసితులకు పునరావాసం పరిహారం పూసే ఎత్తకుండా సోమవారం పోలవరం అంటూ కాలం వెళ్లబుచ్చారని, మరలా వైయస్ జగన్ అధికారంలోకి వచ్చి పోలవరం నిర్వాసితుల ఊసే ఎత్తలేదు అన్నారు. తాతల కాలం నాటి భూమి, ఇల్లు పరిసరాలు ప్రకృతి గిరిజన సాంప్రదాయాలు సాంస్కృతి అన్నిటిని త్యాగం చేసిన ముంపు మండలాల నిర్వాసిత ప్రజానీకానికి అందరికీ ఎకరాకు 50 లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు బిజెపి నరేంద్ర మోడీని కలుస్తూ కాషాయకరణ చేసే ప్రయత్నంలో ఉన్నాడని, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి కేజ్రీ వాళ్ ను అవినీతి ఆరోపణలో జైలుకు పంపించి చంద్రబాబు నాయుడుని తెప్పించి కేజ్రీవాల్ ను తిట్టే కార్యక్రమం పెట్టుకున్నాడని, ప్రమాదకరమైన బిజెపి దాని అనుబంధం సంస్థల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు మాట్లాడుతూ దేవీపట్నం లోని గ్రామాలన్నీ ముంపులోకి గురైన కానీ నేటికీ సరైన పునరావాసం పరిహారం అందజేయకుండానే బలవంతంగా నిర్వాసితులను ఖాళీ చేయించారని, గత వైసిపి నేడు టిడిపి ప్రభుత్వాలు కూడా కేంద్రంలోని బిజెపి కనుసన్నల్లో మెలుగుతూ నిర్వసితులకు తీరని నష్టం కలిగిస్తున్నారని అందుకే పోలవరం పోరు పతాక యాత్రను సిపిఎం పార్టీ చేపట్టిందన్నారు. అక్కడనుండి సోములు గూడెం, రామవరం, అడవి వెంకన్నగూడెం స్వర్గీయ కుంజ బోజ్జి స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడ నుండి ర్యాలీగా సాగుతూ సున్నవారిగూడెం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాజీ ఎంపీపీ కారం.శిరమయ్య వారి స్థూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడనుండి ర్యాలీగా రేకపల్లి గ్రామంలోని జిల్లా కమిటీ సభ్యులు పూనెం. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రేఖపల్లి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన సభలో లోత. రామారావు మాట్లాడుతూ పోలవరం నష్టపరిహారం రావాలంటే పోరాటంతోనే సాధ్యమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని మనం పోరాటాలతోనే నష్టపరిహారం తెచ్చుకోగలమని వారన్నారు. జిల్లా కార్యదర్శి బొప్పెన. కిరణ్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, మర్లపాటి నాగేశ్వరరావు, విఆర్ పురం ఎంపీపీ కారం లక్ష్మి, జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, పంకు సత్తిబాబు, పోడియం, శ్రీరామ్ మూర్తి, పల్లపు వెంకట్, సీసం సురేష్, మేకల నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి, ఎంపీపీ కొమరం పెంటయ్య, పి .లక్ష్మణ్, మండల నాయకులు కారం సుందరయ్య, రమేష్. రమేష్ పులి. బుజ్జి, కారం సత్తిబాబు, సోడి మల్లయ్య, సర్పంచ్ లక్ష్మి, కే సత్యనారాయణ, ప్రకాష్ రావు, కాంతారావు, జి లక్ష్మణరావు సుబ్బమ్మ, సానుభూతిపరులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదు సంవత్సరం పూర్తి కాకుండానే అన్ని పథకాలు ఇస్తాం

### జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నేత ఒమ్మి రఘురాం విమర్శించినందుకు వివరణ ఇచ్చిన టిడిపి నేతలు . ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పై అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంతో పరుగులు పెట్టిస్తున్నారని ముఖ్యంగా అవ్వ తాతలకు పింఛన్ ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచి అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. జగన్ అవ్వ తాతలను మోసం చేస్తూ 2000 రూపాయలు పింఛన్ 3000 చేస్తానని ఐదు సంవత్సరాల కాలం సంవత్సరానికి250 రూపాయలు చొప్పున పెంచి మోసం చేయటం నిజం కాద అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉచిత గ్యాస్ పథకాన్ని అందిస్తున్నారని ఉగాదికి ఉచిత బస్సు, విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం ఇలా అన్ని పథకాలు సంవత్సర కాలం పూర్తి అయ్యేసరికి అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని రోడ్లకు మరమ్మత్తులు చేయలేని దుస్థితి ఉండేదని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు మరమ్మతులు చేయటమే కాకుండా సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సిమెంట్ రోడ్లు డ్రైన్లు వేసేందుకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని పుష్కర ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నారని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ఆధునికరించడమే కాకుండా పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తారని వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేయాలని చూశారని చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని అన్నారు. మీ పార్టీలో పనిచేసిన నాయకులందరూ పార్టీని విడిచి వెళుతున్నారంటే ఒక్కసారి పార్టీ పరిస్థితి ఏంటో నీకు అర్థమవడం లేదా అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, పాఠం శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు

### జనవరి 31న వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహణ

### రాష్ట్రఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు


ప్రజాభూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కొత్త వెంకటేశ్వరరావు( కొండబాబు) మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిఆత్మార్పణ దినోత్సవం పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ వాసవి మాత ఆలయంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహిస్తున్నామని చంద్రబాబు నాయుడు హాజరవుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో అమలులో భాగంగా ఆర్యవైశ్యులను గుర్తించడమే కాకుండా మా విలవేల్పు కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించేందుకు జీవో నెంబర్181 విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకు, జ్యోతుల నవీన్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్యవైశ్యులను గుర్తించలేదని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్యవైశుయ్యలు స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకుంటున్నారని అన్నారు. జనవరి 31వ తేదీ జగ్గంపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపం పక్కన ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని కొండబాబు తెలియజేశారు.

## 4 జిల్లాల పిడి పోస్టుల మెరిట్ జాబితా ప్రకటించాలి:పౌరసంక్షేమ సంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



నాలుగు జిల్లాలకు చెందిన కాంట్రాక్ట్ బేస్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల భర్తీకి చెందిన మెరిట్ జాబితా ప్రకటించాలని పౌర సంక్షేమ సంఘం ప్రభుత్వ ప్రాంతీయ వైద్య ఆరోగ్య సంచాలకుల రెండవ జోన్ అధికారులను కోరింది. గత ఏడాది రాజమహేంద్రవరం ఏలూరు కృష్ణా జిల్లాకు చెందిన మచిలీపట్నం కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీల్లో 4 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా వున్న 20ఫార్మాసిస్ట్ గ్రేడ్ 2 పోస్టులకు స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి మెరిట్ లిస్టు క్రమం చేపట్టినప్పటికీ 4ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు చెందిన మెరిట్ లిస్ట్ ప్రకటించలేదన్నారు. మెరిట్ లిస్టు ప్రకటించకుండా నియామకాలు చేయడం చట్ట విరుద్ధం కనుక ఫార్మా సిస్ట్ అభ్యర్థుల మెరిట్ జాబితా ప్రకటించిన తీరుగా పి డి అభ్యర్థుల మెరిట్ ప్రకటించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు డిమాండ్ చేసారు. జాబితా ప్రకటించక పోవడం వలన అభ్యర్థుల్లో అనేక అపోహలు కలుగుతున్నాయన్నారు.

## పాలకు గిట్టుబాటు ధర కల్పించి రేషన్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ నగరంలోని పాల రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, విశాఖ డైరీని అభివృద్ధి చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గుర్రాల అప్పారావు, తిరుమలశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి చంద్రరావులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాను కలిసి జిల్లా పాల రైతుల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ డైరీ లో పాలు పోస్తున్న పాల రైతులకు ఆవు పాలకు లీటరుకు రెండున్నర నుండి మూడు, నాలుగు రూపాయలు తగ్గించడం దారుణమన్నారు. పాలకు రేషన్ విధానం ప్రవేశపెట్టడం అంటే రైతు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్లు తీసుకోకుండా తిరిగి వెనక్కి ఇచ్చే విధానం వల్ల రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అందువల్ల రేషన్ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. వెంటనే రేషన్ విధానాన్ని రద్దు చేసి రైతులు ఎన్ని లీటర్ల పాలు పోస్తే అన్ని లీటర్ల పాలను తీసుకోవాలని, పశువులను కొనుగోలు చేయాలంటే లక్షలలో ఖర్చు పెట్టాల్సి వస్తుందన్నారు. అదే విధంగా పశువులకు దాణ తదితర ఆహారాన్ని సమకూర్చాలని ఇది చాలా ఖర్చుతో కూడుకొని ఉండటం వల్ల పాలకు



గిట్టుబాటు ధర కల్పించి పాల రైతులను ఆదుకోవాలని అప్పారావు, నాగేశ్వరరావు, చంద్రరావులు ప్రభుత్వాన్ని జేసీకి విజ్ఞప్తి చేశారు.

# ప్రజల ప్రాణాలు కాపాడేది వైద్య దేవుళ్లే...

**గత ప్రభుత్వం వైద్య సేవలను ప్రజలకు దూరం చేసింది.**

**వైద్యులు ప్రశాంతంగా ప్రజలకు వైద్య సేవలు అందించాలి**

**రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రికి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం.**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ**




ప్రజా భూమి రౌతులపూడి

రౌతులపూడి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గా శాసనసభ్యురాలు వరపుల సత్యప్రభ ఉండగా పాలక వర్గ సభ్యులుగా రెడ్డి చిన్నయ్య నాయుడు, బండారు సత్యనారాయణ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులుగా నాతో పాటు బాధ్యతలు స్వీకరిస్తున్న వ్యక్తులు, ఆసుపత్రి వైద్య సిబ్బందికి సహకరిస్తూ , ఆసుపత్రి అభివృద్ధికి , సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నానన్నారు. వైద్యులను భగవంతుడితో పోలుస్తూ ఉంటారు. అంతటి ప్రాముఖ్యత గల వైద్య సేవలో వైద్య సిబ్బంది ప్రజల ప్రాణాలు కాపాడే విషయంలో, మరో భగవంతుడిలా ప్రజల మన్ననలను పొందాలి సూచించారు .రోగులు అస్వస్థతతో మీ వద్దకు వచ్చినప్పుడు వారిని ప్రేమగా పలకరిస్తూ, వైద్య సేవలు అందించాలని విజ్ఞప్తి చేసారు. గత వైఎస్ఆర్సిపి పాలనలో ముందులు లేక, తగిన వైద్య సిబ్బంది లేక రోగులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారు అని,గత ప్రభుత్వం మాస్క్ అడిగితే నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన వైద్యుడ్ని నిర్దాక్షిణ్యంగా చంపేసిందన్నారు. అంతటి భయంకరమైన పరిస్థితుల్లో వైద్యులు గతంలో పనిచేశారని తెలిపారు .

ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని వైద్యులంతా ప్రశాంతంగా మీ విధులు మీరు నిర్వహించుకోవచ్చునన్నారుగత ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా విస్మరించిందని కుక్క కాటుకి, పాము కాటుకు అవసరమైన ఏ ఆర్ వి, ఏ ఎస్ వి.వ్యాక్సిన్ లు అందుబాటులో లేక రోగులు చాలా ఇబ్బంది పడేవారన్నారు. గత ప్రభుత్వం లో అంబులెన్స్ లు తిరగక రోగులు అనేక అవస్థలు పడేవారు అని, ఇతర ప్రాంతాల నుండి ఆసుపత్రికి తరలివచ్చే రోగులు సరైన రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారని తెలిపారు ,రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నాం అన్నారు. రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాం, అవసరమైన మందులను, వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచడం, అంబులెన్సును నిరంతరం అందుబాటులో ఉంచడం, తగినంత వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసుకోవడం, అవసరమైన బెడ్లు, అవసరమైన ఇతర వస్తువులు ఏర్పాటు చేసుకోవడం అంటే అనేక అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాం అన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ నరాలపై విద్యార్థులు ప్రజలు అవగాహనను పెంపొందించుకోవాలి.

## కాకినాడ ఎస్పి జి బిందు మాధవ్





ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

సైబర్ నేరాలపై అవగాహన పోస్టర్లను బుధవారం కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ విడుదల చేశారు. అనంతరంసైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్పరిణామాలు మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

కార్యక్రమంలో పాల్గొన్న కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్

సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, రోడ్డు భద్రత నియమాలు, పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స్ బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు . యువత సమాజానికి ఆదర్శవంతంగా జీవించాలి. ద్విచక్ర వాహనాలు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఎస్పీ కోరారు . ఆధునిక సైబర్ నేరాల పట్ల అవగాహన మరియు రక్షణ పోస్టర్ ను ఆవిష్కరించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా, అవగాహనతో ఉండాలి – జిల్లా ఎస్పీజి.బిందు మాధవ్ పిలుపునిచ్చారు

# భారతీయ కాపు సేవా సమితి జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి గా సైతిన నాగేశ్వరరావు నియామకం

ప్రజా భూమి జగ్గంపేట



భారతీయ కాపు సేవా సమితి జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జిగా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతిన నాగేశ్వరరావును భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు బుధవారం నియమించి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి, కాపుల ఐక్యత కొరకు భారతీయ కాపు సేవా సమితి అండగా నిలుస్తుందని అలాగే జగ్గంపేట నియోజకవర్గంలో తొందరలో భారతీయ కాపు సేవా సమితి లోని అనుబంధ కమిటీలను నియామకం చేపట్టాలని తెలియజేసారు. అనంతరం భారతీయ కాపు సేవా సమితి జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి సైతిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ముందుగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావుకి మరియు కాకినాడ జిల్లా అధ్యక్షులు అడబాల చక్రరావుకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రానున్న రోజుల్లో జగ్గంపేట నియోజకవర్గంలో భారతీయ కాపు సేవా సమితి మరియు అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు.

# జగన్ జల్సాలకు రాష్ట్ర ఖజానా ఖాళీ :ప్రభుత్వ సంపదను దోచుకుతిన్న వైకాపా

## జగన్ పై నిప్పులు చెరిగిన యనమల దివ్య

ప్రజా భూమి తుని

అడ్డగోలుగా అయిన వాళ్ళకు దోచుకు పెట్టిన జగన్ రెడ్డి ఐదేళ్ళ విధ్వంసకర పాలన వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ప్రభుత్వ విప్ యనమల దివ్య ఆరోపించారు. అప్పులు కూడ పుట్టని దయనీయ స్థితికి ఏపీని దిగజార్చారని ఆరోపించిన ఆమె పదిలక్షలతో వైకాపా ప్రభుత్వం ఖజానాను కూటమి ప్రభుత్వానికి అప్పచెప్పిందన్నారు. జగన్ రెడ్డి ప్రజలకు పప్పుబెల్లాలు ఎరవేసి,తుని అనుచరులకు ప్రభుత్వ సంపద దోచుకుపెట్టారని నిప్పులు చెరిగారు. అతను ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 71కోట్లు అసలు వడ్డీ భారం కూటమి నెత్తిన వైకాపా పెట్టిందన్నారు. మొత్తం లక్షా40 వేల కోట్ల భారంతో ఆంధ్రప్రదేశ్ విలవిలలాడే పరిస్థితులను జగన్ చేస్తారన్నారు .గడిచిన ఏడునెలల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం , జగన్ ప్రభుత్వం మిగిల్చిన



ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి 22 కోట్ల బకాయిలను చెల్లించడం జరిగిందని యనమల దివ్య పేర్కొన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వం 1.40 లక్షల కోట్ల బకాయిలను కూటమి ప్రభుత్వానికి కట్టబెట్టారని యనమల దివ్య గణాంకాలతో సహా వివరించారు.

**ప్యాలెస్ రాయుడి విలాసాలకు ప్రభుత్వ సంపద దుబారా**

జగన్ విలాసాలకు ప్రభుత్వ సంపద ఆవిరైందని ప్రభుత్వ విప్ యనమల దివ్య ధ్వజమెత్తారు. ఐదేళ్ళ వైకాపా ప్రభుత్వం జగన్ విలాసాలు, జల్సాలకు 19871.35 కోట్ల ప్రజాధనాన్ని దుబారా చేసిందని ఆమె గణాంకాలను వివరించారు. సెంటు పట్టా పేరుతో ఏడువేల కోట్లు రేషన్ బియ్యంలో మరో ఏడు వేల కోట్లు మింగేశారని యనమల దివ్య జగన్ ను తూర్పారబట్టారు. ఫోటోల మోజులో సచివాలయాలకు వైసీపీ రంగులకు,సర్వేరాళ్లపై ఫోటోలకు 10 వేల కోట్లు వేస్ట్ చేసారని ఆరోపించిన ప్రభుత్వ విప్ తాడేపల్లి ప్యాలెస్ వద్ద సెక్యూరిటీ ఖర్చు వెయ్యి కోట్ల అయితే రుషికొండపై విలాసం భవనాలకు 600కోట్లు హెచ్చించిన జగన్ సర్కార్ చివరికి మద్యం దుకాణాల్లో ఎలుకలు పట్టించడానికి 1.36 కోట్లు చెల్లింపులు చేసిన ఘనాపాటి జగన్మోహన్ రెడ్డి అని ఆమె ఎద్దేవా చేశారు.

**జగన్ రెడ్డి కుటుంబ లూటీ 80లక్షల కోట్లు**

ఒక్క అవకాశం అంటూ అధికార అరుపులు అరిచిన దగాకోరు జగన్ రెడ్డి 8లక్షల కోట్లు ప్రజాధనాన్ని తన కుటుంబానికి దోచుకు పెట్టారని యనమల దివ్య ఆరోపించారు. అశ్రిత పక్షపాతానికిఒడిగట్టిన జగన్ అవినీతి అందు లేదు. ఇందు లేదు సందేహంఎందుకన్నట్టు సంపద అంతటినీ లూటీ చేసేశారని పేర్కన్న ఆమె భూ కేటాయింపులు, అక్రమంగా మైనింగ్, సోలార్ అనుమతులు ఇచ్చిన జగన్మోహన్రెడ్డి రాష్ట్ర సంపదను కొల్లగొట్టారన్నారు

# ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు పోలీసువారి విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న ఏలేశ్వరం ప్రత్తిపాడు శంఖవరం రౌతులపూడి అన్నవరం లలో నివాసముంటున్న ప్రజలకు నిరంతరం సేవలందించడంలో పోలీసు వ్యవస్థ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు బుధవారం తెలిపారు. పోలీసు వారు సహాయం అవసరమైనప్పుడు, మీ సమస్యలను మరియు మీ గ్రామాలలో, మీ చుట్టుపక్కల జరిగే అసాంఘిక కార్యక్రమాల గురించి మీరు నేరుగా మీ పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా తెలియ పరచ వచ్చునని అయన చెప్పారు. ఆయా పోలీస్ స్టేషన్లకు సంబంధించి సంప్రదించవలసిన ప్రత్తిపాడు సర్కిల్ అధికారుల ఫోన్ నెంబర్లు సీఐ సూరి అప్పారావు వెల్లడించారు. సి.ఐ ప్రత్తిపాడు 9440796530ఎస్.ఐ ప్రత్తిపాడు 9440796570 ఎస్.ఐ అన్నవరం9440796571ఎస్.ఐ ఏలేశ్వరం 9440904835ఎస్.ఐ రౌతులపూడి 9440796552అదే విధంగా ప్రజలకు పోలీస్ శాఖ తెలియజేయు చేసేది మీరు దేశంలో గాని రాష్ట్రంలో గాని ఏ జిల్లాలో గాని ఎక్కడ ఉన్నా గాని అత్యవసర పరిస్థితుల్లో పోలీసువారి సేవలు కొరకు టోల్ ఫ్రీ నెంబర్ 112 కి డయల్ చేసి తక్షణమే పోలీసు వారి సహాయాన్ని పొంద వచ్చునన్నారు. అంతేకాకుండా ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మీకు గుర్తు తెలియని వ్యక్తులు నుండి ఫోన్ గాని మెసేజ్ గాని వచ్చిన వారికి మీ యొక్క వ్యక్తిగత వివరాలను గాని ఓటీపీని గాని తెలియపరచకుండా మిమ్మల్ని మీరు సైబర్ నేరాలు నుండి కాపాడుకోవాలన్నారు అదేవిధంగా మీరు ఊరికి వెళ్లే సమయంలో ఇంటి నందు ఎటువంటి విలువైన బంగారు వస్తువులు, డబ్బులు ఉంచకుండా బ్యాంకు నందు గాని మీ బంధువులు వద్ద గానీ భద్రపరచు కోగలరని, అదేవిధంగా



మీ దగ్గరలోని పోలీసు వారికి మీరు ఊరు వెళ్తున్న విషయాన్ని తెలియపరచడం ద్వారా పోలీసువారి పర్యవేక్షణ పొందగలరని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలు వారి వారి ఇంటి వద్ద, వారి వ్యాపార సముదాయాలు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరాలను నియంత్రించడమే కాకుండా, ఏదైనా నేరం జరిగిన సందర్భంలో నేరస్తులను గుర్తించి, వారిని అరెస్ట్ చేసి బాధితులకు తగిన న్యాయం చేయుటకు పోలీసు వారికి సహకరించిన వారు అవుతారని ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు తెలిపారు.

# గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలు పేరా బత్తులు రాజశేఖర్ని గెలిపించాలి

## తెలుగుదేశం పార్టీ నాయకులకు చెప్పిన వర్మ

ప్రజా ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ .వర్మ అధ్యక్షతన ఉభయగోదావరి జిల్లా పట్టభద్రుల ఎన్నికలు కోసం ఎమ్మెల్సీ బూత్ కన్వినర్ మరియు పిఠాపురం మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో పార్టీ కార్యాలయం నందు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ వచ్చే నెల 3వ తారీఖున ఎమ్మెల్సీ షెడ్యూల్ విడుదల అవుతాదని అదే విధంగా ఫిబ్రవరి 27 న పోలింగ్ మరియు మార్చి 3 న ఎమ్మెల్సీ ఓట్లు లెక్కింపు కలదని తెలిపారు. అందరూ కూడా ఎమ్మెల్సీ ఓటర్ వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలనీ ప్రతి గ్రామంలో సుమారుగా 40 నుండి 50 మంది వరకూ ఓటర్లు కలరని అన్నారు. కూటమి నాయకులు



ప్రతి ఓటరును కలిసి కూటమి ప్రభుత్వం నియమించిన పేరాబత్తుల రాజశేఖర్ కి తమ ఓటును వేసి, పేరాబత్తుల రాజశేఖర్ గెలుపుకు కూటమి నాయకులు కృషి చేసి, కరపత్రాలు అందజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సకుమళ్ళ గంగాధర్ రావు మరియు బూత్ కన్వినర్ బర్ల అప్పన్న, ఎలుగుబండి బాబులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గండేపల్లి లో మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు.

ప్రజాభూమి గండేపల్లి.

జాతీయ మహిళా కమిషన్ మరియు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆద్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయ విజ్ఞాన సదస్సును గండేపల్లి మండలంలోని మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పెద్దాపురం%ఎ××% వ అడిషనల్ జిల్లా న్యాయమూర్తి జస్టిస్ జి. చాముండేశ్వరి మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ ,ఆర్థిక స్తోమత లేకపోవడం న్యాయం పొందడానికి ఆటంకం కాకూడదనే ఉద్దేశంతో ప్రతీ ఒక్కరికీ న్యాయస్థానాలలో న్యాయం జరగాలని ఉచిత న్యాయ సేవా సంస్థలు ఏర్పాటు చేశారనీ,వారసత్వ ఆస్థులు కొనుగోలు చేసినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ, ఆస్థి మార్పిడి పత్రాలు క్రమపద్ధతిలో ఆన్లైన్ చేసుకుంటే కోర్టుల్లో సివిల్ తగాదాలు సులభంగా పరిష్కారం అవుతాయని అన్నారు. న్యాయ వాదులు ఎ. ప్రభూజీ,ఎం. రాంబాబు, ఎస్. దుర్గారావు ,ఎస్ విశాలాక్షి బాల్య వివాహాల నిషేధ చట్టం, వరకట్న నిరోధక చట్టం, లోక్



అదాలత్ ల ద్వారా సత్వర పరిష్కారం, లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి వివరించారు. ఎంపీడీఓ నాతి బుజ్జి, సీడీపీఓ పూర్ణిమ, సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్కే శ్రీనివాస్, తాహశిల్దార్ శ్రీనివాస్ లు మహిళల భద్రత, సంరక్షణ కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేస్తూ, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు, మహిళా ట్రాఫికింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీఎం సన్యాసి రావు, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల నాయకురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకు లేదు సంవత్సరం పూర్తి కాకుండానే అన్ని పథకాలు ఇస్తాం

## జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసిపి నేత ఒమ్మి రఘురాం విమర్శించినందుకు వివరణ ఇచ్చిన టిడిపి నేతలు . ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ విజనరీ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు పై అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ఆరు నెలల కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంతో పరుగులు పెట్టిస్తున్నారని ముఖ్యంగా అవ్వ తాతలకు పింఛన్ ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచి అందించిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. జగన్ అవ్వ తాతలను మోసం చేస్తూ 2000 రూపాయలు పింఛన్ 3000 చేస్తానని ఐదు సంవత్సరాల కాలం సంవత్సరానికి250 రూపాయలు చొప్పున పెంచి మోసం



చేయటం నిజం కాద అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉచిత గ్యాస్ పథకాన్ని అందిస్తున్నారని ఉగాదికి ఉచిత బస్సు, విద్యా సంవత్సరం పూర్తయ్యేసరికి తల్లికి వందనం ఇలా అన్ని పథకాలు సంవత్సర కాలం పూర్తి అయ్యేసరికి అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేదని రోడ్లకు మరమ్మత్తులు చేయలేని దుస్థితి ఉండేదని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు మరమ్మతులు చేయటమే కాకుండా సిమెంట్ రోడ్లు వేయిస్తున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సిమెంట్ రోడ్లు డ్రైన్లు వేసేందుకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని పుష్కర ఎత్తిపోతల పథకం ఆధునీకరణకు చర్యలు తీసుకుంటున్నారని చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని ఆధునికరించడమే కాకుండా పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తారని వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర రాజధాని అమరావతిని నిర్వీర్యం చేయాలని చూశారని చంద్రబాబు నాయుడు అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి కోట్లాది రూపాయలు నిధులు తీసుకొస్తున్నారని అన్నారు. మీ పార్టీలో పనిచేసిన నాయకులందరూ పార్టీని విడిచి వెళుతున్నారంటే ఒక్కసారి పార్టీ పరిస్థితి ఏంటో నీకు అర్థమవడం లేదా అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, జీను మణి బాబు, దేవరపల్లి మూర్తి, పాఠం శెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి గ్రామానికి చెందిన దేవుడి ఆపరేషన్ కి ఆర్థిక సహాయం అందించిన ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్

ప్రజా భూమి ప్రతినిధి ప్రతిపాడు

ప్రత్తిపాడు మండలం, వాకపల్లి గ్రామానికి చెందిన ముడదా దేవుడు చేతికి ఆపరేషన్ చేయించుకున్నారు వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని 5000 ఆర్థిక సాయం చేసిన ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో బర్ల గోవింద్ మాజీ వైస్ సర్పంచ్ అవ్వా ఆదినారాయణ, జిల్లా యాదవ సంఘమలు ఉపాధ్యక్షులు మడబాల



బాబి , వైసిపి యూత్ లీడర్ కిల్లాడి శివ , గొర్ల కుశరాజు గొర్ల రామజినేయులు , కిల్లాడి దేవుడి , కిల్లాడి నూకరాజు , లోక సూర్య చంద్ర , కొప్పిశెట్టి వీరబాబు , నెలపర్తి రమణ , బొల్లం తాతారావు , పకుర్తి దొంగబాబు , గింజల ప్రసాద్ , కోలా తాతబాబు , బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు, తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

## దేవాలయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి....!
### రామాలయం నిర్మాణానికి చెక్కుని అందజేసిన మంత్రి తండ్రి సత్యం



ప్రజాభూమి కాజులూరు.
దేవాలయాల పరిరక్షణకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టి అధిక ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం పేర్కొన్నారు. ఏమేరకు బుధవారం కాజులూరు మండలం శలపాక,పెద్దపేటలో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండరామ స్వామి ఆలయానికి దేవాదాయ శాఖ మంజూరు చేసిన రూ. 8 లక్షల రూపాయలు చెక్కును ఆయన ఆ గ్రామ పెద్దలకు అందజేశారు. రామాలయం పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఈసంధర్బంగా సత్యం ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ హిందూ దేవాలయాల అభివృద్ధి, పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుంటుందన్నారు. దేవాలయాలకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పలు సౌకర్యాలు ఏర్పాటు చేసిందన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టటంతో పాటు దేవాలయాల్లో అందుతున్న సేవలు భక్తుల ద్వారా తెలుసుకునేందుకు ప్రభుత్వం క్యూ ఆర్ కోడ్ ను ప్రవేశపెట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శలపాక గ్రామ సర్పంచ్ పోతుల గనిరాజు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగు మందులు వాడకంలో జాగ్రత్తలు పాటించండి.....!
### -కోలంక పొలంబడిలో వ్యవసాయ అధికారి అశోక్.
### -అవసరం మేరకే కాంప్లెక్స్ ఎరువుల వాడాలి.




ప్రజాభూమి, కాజులూరు.
రైతులు తమ పంట పొలాల్లో పురుగుమందులు వాడకంలో తగు జాగ్రత్తలు ,ఐదికారులు,సూచనలు పాటించి ఖర్చులు తగ్గించుకోవాలని కాజులూరు మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ సూచించారు. ఈ మేరకు బుధవారంకాజులూరు మండలం కోలంకలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది. కార్యక్రమం ఆగ్రామ రైతులతో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఎరువాక కేంద్ర శాస్త్రవేత ఏ ఎస్ ఆర్ శర్మ, ఏ డి ఏ పి. మాధవి , మండల వ్యవసాయాధికారి వి. ఆశోక్ లు పాల్గొని తమ తమ అమూల్యమైన సలహాలు ,సూచనలు, రైతులకు తెలియజేశారు.ఈసందర్బంగా వారు మాట్లడుతూ రైతులు వరి సాగులో ఏపురుగుకు ఏవిదమైన మందులు వాడాలో తెగుళ్ళుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలు, చర్యలు రైతులకు వివరించారు.అలాగే రైతులు పంటపోలాల్లో తెగుళ్ళని వెంటనే తెలుసుకొనేందుకు ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునని యాప్ తెగుళ్ళు ఎలా గుర్తించాలలో చూపించడం జరిగింది.అలాగే రైతులందరూసమగ్ర ఎరువుల యాజ మాన్యం పద్దతులను పాటించి సాగు ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు .ఎరువాక కేంద్రం శాస్త్రవేత వైఎస్ఆర్ శర్మ మాట్లాడుతూ కలుపు విషయంలో యాజమన్యం ఎటువంటి కలుపు మందులు వాడాలో పరిశోధనాలో వున్న కలుపు మందులు మాట్లాడుతు మందులు వాటిపని తీరును రైతులకు వివరించారు. పురుగు మందులు, తెగుళ్ళ మందు పిచికారీలో తీసుకోవలసిన చర్యలు రైతులకు ఈసందర్భంగా వివరించారు.

## ఏ ఐ వై ఎఫ్ జిల్లా నూతన కమిటీ




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
ఏఐవైఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నూతన అధ్యక్ష,- కార్యదర్శి లుగా కె శ్రీనివాస్, పి త్రిమూర్తులు ఏకగ్రీవంగా బుధవారం ఎంపికయ్యారు. అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులుగా కె శ్రీనువాసు (రాజమండ్రి రూరల్)ప్రధాన కార్యదర్శిగా పి త్రిమూర్తులు జిల్లా సెంటర్) ఉపాధ్యక్షులుగా చింతల పూడి సునీల్ ( గోపాలపురం) ఆర్గనైజింగ్ కార్యదర్శి గా కె రామచంద్రరావు రాజమండ్రి సిటీ) సహాయ కార్యదర్శి గా బి రాజు అనపర్తి) కోశాధికారిగా బాబు భరత్ రాజానగరం) తో పాటు కమిటీ సభ్యులుగా మరో 9 మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం
కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం ఈవీఎం గొడవ తనిఖీ చేయడం జరిగిందని కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. స్థానిక ఎఫ్ సీఐ గోడౌన్ లో భద్రపరిచిన ఈవీఎం కేంద్రాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ఈవీఎం భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల వివరాలను, సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీస్ భద్రత సెక్యూరిటీ షిఫ్ట్ వారి వివరాలను అడిగి తెలుసుకుని అనంతరం రిజిస్టర్ లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట రాజకీయనాయక ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జంతు సంక్షేమం మనందరి బాధ్యత
### - జంతు హింస నివారణ చట్టంపై అవగాహన ముఖ్యం
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జంతు సంక్షేమం అనేది మనందరి బాధ్యత అని.. జిల్లాలో జంతు సంరక్షణలో స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.
జంతు సంక్షేమ పక్షోత్సవాలు (జనవరి 14-30) సందర్భంగా జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు గ్రామ, మండల స్థాయిలో క్విజ్, వక్తృత్వ, వ్యాస రచన అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బుధవారం జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించగా, విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లో సర్టిఫికేట్లు, బహుమతులు అందజేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్టాడుతూ జంతు హింస నివారణ చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని, జంతు సంరక్షణ ప్రాధాన్యతను గుర్తెరిగి మసలుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డిప్యూటీ డైరెక్టర్ డా. మోసెస్ వెస్లీ, ఏడీ డా. వి.కృష్ణమూర్తి, సమగ్రశిక్ష ఏఎంవో ఎస్.అశోక్ బాబు, సెంట్రల్ ఎంఈవో విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి....!రామచంద్రపురం డిఎస్పి రఘువీర్

**డీఎస్పీ ఆధ్వర్యంలో రామచంద్రపురం నుండి మండపేట వరకు బైక్ ర్యాలీ.**

**మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకే.**







ప్రజాభూమి, రామచంద్రపురం.
ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తే ప్రమాదాల బారి నుండి తమ ప్రాణాలు రక్షించుకో వచ్చునని రామచంద్రపురం డిఎస్పి బి.రఘువీర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆధ్వర్యంలో రామచంద్రపురం డివిజన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది రామచంద్రపురం నుండి మండపేట వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రఘువీర్ మాట్లాడుతూ రహదారి భద్రతలో భాగంగా వాహనదారులకు హెల్మెట్ ధరించ డంపై అవగాహన కల్పించడానికి ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు.నేషనల్ హైవే రిపోర్ట్స ప్రకారం గంటకు 50 ప్రమాదాలు జరిగితే 20 మంది చనిపోతున్నారని తెలిపారు. అలాగే 87% మంది రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ లేని కారణంగానే చనిపోతున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా హెల్మెట్ లేని కారణంగా సంవత్సరానికి 52 వేల మంది చనిపోతున్నట్లు డీఎస్పీ రఘువరన్ చెప్పుకొచ్చారు. ఈరోజు ద్విచక్ర వాహన దారులకు హెల్మెట్ ప్రాముఖ్యతను తెలిపేందుకే ఈ భారీ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని అని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, ఆ వెయ్యి రూపా యలుతో హెల్మెట్ కొనుక్కుని ప్రయాణాలు కొనసాగిం చాలని డిఎస్పి వాహదారులకు సందర్భంగా సూచిం చారు. అలాగే మద్యం సేవించివాహనం నడపరాదని అలా కాదని అతిక్రమిస్తే జైలుకు పంపడం ఖాయమని ఆయన సందర్భంగా హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై వెనక ఉన్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. హెల్మెట్ లేని ప్రమా దాల్లో 87% లో30% వాహనంపై వెనకున్న వ్యక్తులు మరణిస్తు న్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రపురం సిఐ వెంకట నారాయణ, మండపేట రూరల్ సిఐ దొరరాజు, రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు లతోపాటు రామచంద్రపురం డివిజన్ పరిధిలో గల ఎస్సై లు, పోలీస్ సిబ్బంది, కళాశాల విద్యార్థులు, తదితరులు ఈ హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్ లో విలీనంచేయాలి.సిపిఎం రాష్ట్ర నాయకులు డిమాండ్

### విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ జాతాకు జిల్లాలో ఘన స్వాగతం



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవదరం
విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్లో విలీనం చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకులు యు రామస్వామీ డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా చేపట్టిన విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ జాతా బుధవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం చేరుకుంది. జాతాకు స్థానిక నాయకులు శ్యామల సెంటర్ వద్ద పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు టి.అరుణ్ అధ్యక్షత వహించారు. ఈ జాతాను ఉద్దేశించి యు రామస్వామి మాట్లాడుతూ విశాఖ ఉక్కుపరిశ్రమకు కేంద్ర ప్రభుత్వం కేవలం ప్యాకేజీ ప్రకటించి చేతులు దులుపుకోవటం సరైంది కాదని అన్నారు. ఉక్కు పరిశ్రమకు ఇనుము గనులు కేటాయించడంతో పాటు, ప్రైవేటీకరణ ప్రయత్నాలను విరమించుకుంటున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరగబోయే సిపిఎం 27 వ రాష్ట్ర మహాసభలలో చర్చించి విశాఖ ఉక్కు పరిరక్షణకు తీర్మానం చేయనున్నామని వెల్లడించారు. భవిష్యత్తు కార్యచరణ రూపొందించి ప్రజల భాగస్వామ్యంతో విశాల ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర నాయకులు జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేసేందుకు కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్ర పూరిత విధానాల ను వివరించారు. ఎస్.బి.హెచ్ ఎస్.బి.ఐలో, ఆంధ్రాబ్యాంకును యూనియన్ బ్యాంకులో విలీనం చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర నాయకులు బి.గురప్ప మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఉత్పత్తి 20 మిలియన్ల టన్నులకు విస్తరించే అవకాశం ఉందని అన్నారు. సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశాలున్నాయని వివరించారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఎన్ రామారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమ రాష్ట్రంలో ఏకైక భారీ పరిశ్రమ అని అన్నారు. విభజన హామీలు అమలు చేయటంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రాష్ట్రానికి ద్రోహం చేస్తున్నప్పటికీ గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్ర నాయకులు వై రాము మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత ఘనులు కేటాయిస్తామంటూ యువగళంలో హామీ ఇచ్చిన నారా లోకేష్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చారని గుర్తు చేశారు. తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు విశాఖ ఉక్కుపై ఆధారపడి ఉందని వివరించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ప్రస్తుతం ఉపాధి లభిస్తోందని తెలిపారు. సెయిల్లో విలీనం చేయటంతో నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే అవకాశాలున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బి.మహేష్, యు సోమేష్, జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు జువ్వల. రాంబాబు, టి.తులసి, బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ రాజా, సుందరబాబు, బి. పూర్ణిమరాజు, రాణి, సీనియర్ నాయకులు పోలిన వెంకటేశ్వరరావు, ఎస్ ఎస్ మూర్తి, సావిత్రి, తాతరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో మంత్రి సుభాష్ కి దక్కిన అరుదైన గౌరవం

**కేంద్ర మంత్రులతో దక్కిన వేదికను పంచుకునే అవకాశం**

**మంత్రి వాసంశెట్టి సుభాష్**




ప్రజాభూమి ,రామచంద్రపురం.
రామచంద్రపురం ఎమ్మెల్యే ,రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కి న్యూఢిల్లీలో అరుదైన గౌరవం దక్కింది.న్యూఢిల్లీలో జరుగుతున్న అఖిల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రుల సమావేశంలో కేంద్ర మంత్రులతో పాటు వేదికను పంచుకునే అవకాశం దక్కడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేసారు. వేదిక పైన అన్ని రాష్ట్రాల కార్మిక శాఖ మంత్రుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్మిక సంస్కరణ లలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎంతో ముందంజలో ఉందని, విజనరీ లీడర్ అయినటువంటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లో కార్మిక సంస్కరణలు 2015 నుండే అమలు చేశారని వాటినే ఇప్పుడు కేంద్రం చాలావరకు అమలు చేస్తుంది అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడుల ఆకర్షణతో పారిశ్రామికీకరణలో ముందంజలో ఉండడంతో పాటు కార్మికుల సంక్షేమం పట్ల కూడా ఎంతో శ్రద్ధ వహిస్తుందని ఆయన కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా 4000 నుండి 15000 వరకు పెన్షన్లను అందిస్తున్నారని, ఇది దేశంలోనే అత్యధికమని, ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా 25 లక్షల వరకు బీమా అందిస్తున్నారని ఇది కూడా దేశంలోనే అత్యధికమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పేదల ప్రజల పట్ల కార్మికుల పట్ల ఉండే నిబద్ధతకు ఇది నిదర్శనం అని కేంద్రమంత్రి కొనియా డారు .ప్రస్తుతం కేంద్రం అమలు చేయాలనుకుంటున్న చాలావరకు కార్మిక సంస్కరణలు 2015 లోనే చంద్రబాబు నాయుడు అమలు చేయడం ఆయన విజనరీ నాయకత్వానికి నిదర్శనమని కేంద్ర మంత్రి కొనియాడినట్లు మంత్రి సుభాష్ అన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర సాధన -2047 లక్ష్యంగా ఒక విజన్ తో పనిచేస్తున్నారన్నారు.వికసిత్ భారత్ లో స్వర్ణాంధ్రను భాగ్యస్వామ్యం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు, ప్రాజెక్టులు, రాష్ట్రంలో అమలవుతున్న వివిధ పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల పెంపు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా, అభివృద్ధే తారక మంత్రంగా ఒక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారన్నారు.
సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏటువంటి చర్యలు తీసుకుంటే ఈ రాష్ట్రంలో రాబోయే కాలంలో కార్మికుల భవిష్యత్తుకు పునాదులు వేసే విధంగా కార్యక్రమాలు చేపడుతున్నామని, ఏ రాష్ట్రానికి లేని విధంగా మన ముఖ్యమంత్రి ఆలోచనతో ఎన్నో విషయాలను పొందుపరిచి రాబోయే తరానికి ఒక దిక్సూచిగా ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని , రాష్ట్రంలో పరిశ్రమ ప్రోత్సా హకాల విషయంలోను, ఉద్యోగ అవకాశాల విషయంలోను ప్రణాళిక బద్ధంగా సాగుతున్నాం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కూటమిగా పని చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈవేదికపై కేంద్ర కార్మిక శాఖా మంత్రి మాన్షిక్ మాండవియా తోపాటు సెక్రెటరీ లు ఉన్నారు.

## పశు వైద్య శిబిరాలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా టిడిపి అధ్యక్షులు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్**



ప్రజా భూమి జగ్గంపేట
ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. జగ్గంపేట మండలం పశు వైద్య అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం గ్రామంలో పశు ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతుల నవీన్, జిల్లా పశు వైద్య అధికారి డాక్టర్ సూర్య ప్రకాష్ రావు పాల్గొని పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పశువులు ఉన్న ప్రతి ఒక్క రైతు పశువులు ఆరోగ్యంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ వైద్య శిబిరాలు ఉపయోగపడ తాయని పశువులకు ఆరోగ్యంగా ఉండేందుకు తగిన సూచనలు సలహాలు మందులు పశు వైద్యులు అంది స్తారని ప్రతి రైతు ఈ సదా అవకాశాన్ని వినియోగిం చుకుంటారని ఇందుకోసం పశువుల కు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు పశువుల పోషణకు అణువుగా ప్రభుత్వం గోశాల నిర్మాణం చేపట్టిందని పశు వైద్య శిబిరాలను గ్రామాల్లో ఉన్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, అడబాల ఆంజనేయులు, పోట్రూరాముడు, బొడ్డు బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం సూర్య విద్యా గ్రంథాలయంలో పూరూవి య చౌ సాంప్రదాయ జానపద కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం
కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యనారాయణ విద్యా గ్రంథాలయంలో సంగమేశ్వర సంగీత సమైక్య పిఠాపురంలో బుధవారం సాయంత్రం.పూరూ లి య సాంప్రదాయ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం చేసిన వాళ్ళు పశ్చిమ బెంగాల్ పేరుగాంచిన జానపద కళాకారులు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో అద్భుతంగా అమోఘంగా కళాకారులు నాట్యము పులి వేషాలు అమ్మవారి వేషాలు నెమలి నాట్యం చేసినట్టు అద్భుతంగా ఆమోదంగా కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం శ్రీ సూర్యనారాయణ విద్యా గ్రంథాలయంలో కొండేపూడి శంకర్రావు వెన్నపు చక్రధర్ అల్లవరపు నగేష్ ప్రసాద్ మాస్టారు ఈ కార్యక్రమాన్ని చూడ్డానికి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి నృత్య ప్రదర్శన చేసి వారికిధన్యవాదాలు తెలియజేశారు



ప్రజాభూమి


## కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులకు చలి కోట్ల పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల:




స్థానిక పోరుమామిళ్లలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారంతో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న 274 మంది బాలికలకు సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు ఉచితంగా చలి కోట్లను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, జి శ్రీకాంత్ రెడ్డి విద్యార్థినులకు అందజేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ హాస్టల్లో ఉండి చదువుచు చలికాలంలో ఇబ్బంది పడుతున్నారనే ఉద్దేశంతో ఈ చలి కోట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినిలు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ఆలోచన తీరు మారాలి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



144 సంవత్సరాల తర్వాత జరుగుతున్న మహా కుంభమేళా గురించి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుర్వ్యాఖ్యలు చేయడం సంస్కారహీనమని హిందుత్వ సంస్థల ప్రతినిధులు బి.ఫణి రావు, యు. శ్రీనివాసరెడ్డి, జీ. శ్రీనివాస్, డి . శ్రీనివాసరావు , పి . రాఘవరెడ్డి విలేకరులకు తెలియజేశారు. హిందువుల ఆచార సాంప్రదాయాలపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ సందర్భంగా, మూర?ంగా వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని వారు హితవు పలికారు. గంగలో మునిగితే పేదరికం పోతుందా? అంటూ వ్యంగ్యంగా మాట్లాడడం మహాకుంభమేళా ఆధ్యాత్మికతను ప్రశ్నించినట్లే అవుతుందని, భారతీయతపై ఆయనకు ఉండే ద్వేషము, కసి ఈ వ్యాఖ్యల ద్వారా అర్థమైందని వారు అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని హిందువులు అర్థం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా కోరేవారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఎవరు మాట్లాడినా క్షమించేది లేదని వారు హెచ్చరించారు.

## కారు అద్దం ధ్వంసం చేసిన గుర్తుతెలియని వ్యక్తులు

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణంలోని ఋషి స్కూల్ వెనుక భాగంలో ఉన్న వైకాపా నాయకుడు, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ యజమాని ఇరికిరెడ్డి వీరారెడ్డి కారు వెనుక అద్దాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ బజారు నుండి రాత్రి ఇంటికి వచ్చి కారు ఇంటి పక్కలో పెట్టి వెళ్ళడం జరిగిందన్నారు. అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎవరో పగలగొట్టి ఉంటారని ఆయన అన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు.

## గాయపడిన దస్తగిరి రెడ్డిని పరామర్శించిన టిడిపి నాయకులు

ప్రజాభూమి, పులివెందుల



తొండూరు మండలం ఇనగలూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దస్తగిరిరెడ్డి ఘర్షణలో గాయపడిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాసులరెడ్డి, పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి)లు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దస్తగిరిరెడ్డిని బుధవారం పరామర్శిం చారు. అనంతరం ఘర్షణకు సంబంధించి వివరా లను దస్తగిరి రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు వైద్యులతో మాట్లాడి గాయప డిన దస్తగిరిరెడ్డికి మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ మోహన్ రెడ్డి, విశ్వనాథరెడ్డి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కూలేందుకు సిద్ధంగా ఉన్న కాలువ పైకప్పు

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు కెనరా బ్యాంక్ సమీపంలో ఉన్న పెద్ద కాలువ పైకప్పు కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇక్కడ బ్యాంకు కి వచ్చేవారు, ఎల్ఐసి, కార్యాలయానికి వచ్చేవారు, ఏటీఎంకు వచ్చేవారు వందల మంది ఈ కాలువపై నడుస్తూ ఉంటారు. ఉన్నట్టుండి ఈ కాలువ పైకప్పు కూలితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మున్సిపల్ అధికారులు స్పందించి పార్నపల్లి రోడ్డు సమీపంలో ఉన్న పెద్ద కాలువ పైకప్పు మొత్తం అక్కడక్కడ కూలేందుకు సిద్ధంగా ఉందని, గతంలో గుత్తేదారులు నాసిరకంగా వేయడంతో ఎక్కడి పైకప్పు అక్కడ కుంగిపోతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కాలువ పైకప్పును తూతూ మంత్రంగా కాకుండా భద్రంగా ఉండే విధంగా వేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధన బీజేపీ తోనే సాధ్యం

### - బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్

ప్రజాభూమి, వేంపల్లె



రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన బీజేపీతోనే సాధ్యమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ అన్నారు. దేశ వ్యాప్తంగా బీజేపీ నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ లో భాగంగా వేంపల్లిలో బీజేపీ నేతలు అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ 75 సంవత్సరాల భారత రాజ్యాంగ ప్రస్థానంలో జాతి జీవనాన్ని మౌలికంగా ప్రభావితం చేసిన హిందూకోడ్ బిల్, మౌలిక విధులు, పంచాయతీరాజ్ వ్యవస్థ వికేంద్రీకరణ, కేంద్రీకృత ప్రణాళికాబద్ధ ఆర్థిక విధానాలకు స్వస్తి, ఆర్టికల్ 370 రద్దు మొదలైన రాజ్యాంగ సంస్కరణలు మహోన్నత గ్రంథమైన రాజ్యాంగం స్ఫూర్తితో అమలులోకి వచ్చాయని తెలిపారు. 60 సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏనాడూ అంబేద్కర్ ను గౌరవించలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని వాజ్ పేయి అంబేద్కర్ కి భారతరత్న ఇచ్చి గౌరవించిందని తెలిపారు. తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు భావి తరాల వారికీ తెలిసేలా అంబేద్కర్ పంచ తీర్థ పేరుతొ ఐదు చోట్ల ఆయన విగ్రహాలు ఏర్పాటు చేసారని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజారంజాకా స్కీములు పెట్టి సూపరిపాలన అందిస్తా ఉంటే ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ విమర్శించడమే పనిగా పెట్టుకుందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్రారెడ్డి, లక్ష్మి రెడ్డి, బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, చరణ్, రంగారెడ్డి ప్రసాద్ సూరి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులు పూర్తి చేయండి- జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

### రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి, వేంపల్లె



గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆదేశించారు. బుధవారం పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి, వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి లతో కలిసి అసంపూర్తి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పనులకు సంబంధించి వివరాలను అధికారులతో తెలుసుకున్నారు. అంతకు ముందు స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద బిటెక్ రవి, రఘునాథ్ రెడ్డి, రామమునిరెడ్డి కలెక్టర్ ని ఘన స్వాగతం పలికారు. అలాగే పుష్పగుచ్ఛం అందజేశారు. అంతేకాకుండా బిటెక్ రవి, నాయకులు, కార్యకర్తల ద్వారా మండల పరిధిలోని వివిధ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి, వెంటనే పరిష్కరించాలని బిటెక్ రవి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ ఛైర్మన్ జోగిరెడ్డి, పులివెందుల ఆర్డీఓ చిన్నయ్య, రోడ్డు భవనాల శాఖ ఇఇ మాధవి, డీఇ వేణుగోపాల్, ఏఇ మనోహర్ రెడ్డి, పిఆర్ డీఇ సుధాకర్ రెడ్డి, ఏఇ శ్రీనివాసులు, పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి, సిఐ సురేష్ రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, జగన్నాథరెడ్డి, పివి రమణ, కొండయ్య, శేషారెడ్డి, రజనీకాంత్ రెడ్డి, వేమాకుమార్, డక్కారమేష్, మహమ్మద్, జబిబుల్లా, మడక శ్రీను, మల్లికార్జున, అల్లాబకష్, షరీఫ్, భాస్కర్ పాల్గొన్నారు.

## రైతు బజార్ లో ఉచితంగా కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకోండి

### రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఉన్న రైతు బజార్ లోని గదులలో ఉచితంగా కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రుచిత అన్నారు. బుధవారం పట్టణంలోని తోపుడు బండ్లపై కూరగాయలు పెట్టుకుంటున్న వారి దగ్గరకు వెళ్లి రైతు బజార్లో మీరు దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉచితంగా గదులు ఇస్తామని, ఎటువంటి అద్దె చెల్లించాల్సిన అవసరం లేదని కూరగాయల వ్యాపారస్తులను ఆమె కోరారు. ఎండలకు వర్షానికి ఇబ్బంది పడకుండా కూరగాయల మార్కెట్లో గదులు ఉన్నాయని రోడ్లపై ఎన్నాళ్ళని వ్యాపారాలు చేస్తారని వారికి తెలిపారు. ఎవరైనా రైతు బజార్లో దుకాణాలు పెట్టుకోవాలనుకున్నవారు వెంటనే కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. బజార్లోని ప్రతి కూరగాయల వ్యాపారస్తులు, ఆకుకూరలు అమ్మే వారి వద్దకు ఆమె వెళ్లి వారి పేర్లను సేకరించి నమోదు చేసుకున్నారు.

## పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్ట్ ను నిర్వహించండి-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

ప్రజాభూమి,వేముల



పర్యావరణ సహితంగా యురేనియం ప్రాజెక్టు ను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తుమ్మలపల్లి యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సందర్శించి సంబంధిత అధికారులతో ప్రాజెక్ట్ పనులు ఉత్పత్తులు ఇతర అంశాలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ గనుల్లో ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా భద్రత ప్రామాణాలను పాటించాలన్నారు. ప్రాజెక్టు నిర్వహణ,భద్రతాపరమైన అంశాల్లో ఎలాంటి అలసత్వం వహించారాదన్నారు. ప్లాంటేషన్( మొక్కల పెంపకం) కార్యక్రమాన్ని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చేపట్టాలని అటవీశాఖ అధికారులను ఆదేశించారు. యురేనియం గనుల వల్ల పరిసర గ్రామాలు ప్రభావితం కాకుండా చూడాలన్నారు. అలాగే జిల్లా విపత్తు నిర్వహణ కమిటీతో సమన్వయం చేసుకుంటూ మాక్ డ్రిల్ లు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదట యు.సి.ఐ.ఎల్ అధికారులు ప్రాజెక్టు పై పిపిటీ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. యురేనియం ప్రాజెక్టుకు ఏ పల్లెలు దగ్గరగా ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యురేనియం ప్రాజెక్టు (టైలింగ్) వ్యర్థపదార్థాల నిల్వలు, స్టోరేజ్ సామర్థ్యం వంటి అంశాలపై ఆరా తీశారు. 300 ఎకరాలలో తుమ్మలపల్లి వ్యాలీలో నూతన వ్యర్థపదార్థాల స్టోరేజ్ ప్రాంతాన్ని గుర్తించినట్లు కలెక్టర్ కు తెలుపగా ఇప్పటినుంచే సర్వే పనులు మొదలుపెట్టి అందుకు సంబంధించిన పనులు పూర్తి చేయాలన్నారు. రోజుకు ఎన్ని టన్నుల యురేనియం ఉత్పత్తి అవుతుందని అధికారులు అడిగి తెలుసుకున్నారు. అలాగే గనుల్లో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు. ఎన్ని షిఫ్ట్ లు నిర్వహిస్తున్నారని అధికారులు అడిగి తెలుసుకున్నారు. వెంటిలేషన్,హాని కర వాయువులు, అంబులెన్స్ తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాసుల రావు,యుసీఐఎల్ అధికారులు సుమన్ సర్కార్, కిశోర్ భగత్, శ్రీకాంత్, మాతి వన్నన్ సంజయ్ చటర్జీ, పులివెందుల ఆర్డిఓ చిన్నయ్య , ఆర్ అండ్ బి డిఈ మాధవి, తహసిల్దార్ ఇందిరా రాణి, ఎస్సై ప్రవీణ్ కుమార్,రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగా నియమితులైన సూపర్నెంట్ ఆఫ్ పోలీసును గౌరవప్రదంగా కలిసిన జిల్లా ఎన్జీవోలు

ప్రజాభూమి ,కడప



జిల్లా, నూతన సూపర్నెంట్ ఆఫ్ పోలీస్ గా , ఎస్పీ నియమితులైన జీవి అశోక్ కుమార్ ని ఎస్పీ ఆఫీసు నందు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినా మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్, కలవడం జరిగింది. అలాగే కడప జిల్లాలో వివిధ ప్రాంతాల్లో 15 రోజులు పాటు మాదకద్రవ్యాల నిర్మూలన కోసం కడప జిల్లాలో ఉన్నటువంటి వివిధ స్వచ్ఛంద సేవ సంస్థలు వివిధ రూపాల్లో కార్యక్రమాలు నిర్వహించడం గురించి తెలియజేయడం జరిగినది.. అలాగే మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ఎల్లవేళల కార్యక్రమాలు నిర్వహించ డానికి కోసం ఎన్జీవోస్ అందుబాటులో ఉంటారని ఎస్పీ గారికి తెలియజేయడం జరిగింది.. అలాగే ఎస్పీ గారు మీ సపోర్ట్ తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్వర్ణ కుమారి పాల్గొన్నారు..

## కోదండ రాముని సన్నిధిలో పీఠాధిపతులు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఆంధ్రుల అయోధ్యగా పేరుగాంచిన శ్రీ ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని బుధవారం నాడు ఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాద కులవారు దర్శించుకున్నారు ఈయన రాకతో ఆలయ అర్చకులు వీణ రాగవాచార్యులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సహస్రనామాలు జపించ లేని వారు శ్రీ రామ నామం జపించిన ఎంతో పుణ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిటిడి అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### రాష్ట్రంలో విధ్వంసకరపాలన సాగించి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిన వైయస్ జగన్ విడ్డూరంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాటలు

ప్రజాభూమి, పులివెందుల



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి( బీటెక్ రవి) పేర్కొన్నారు బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నీతి అయోగ్ రిపోర్ట్ పై మాట్లాడితే వైయస్ అవినాష్ రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీల లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నారని ఇప్పటికే పింఛన్లు పెంచడం జరిగిందని, అలాగే దీపం పథక%శీ% ద్వారా గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. వైయస్ జగన్ రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగించి అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించి నిర్వీర్యం చేసినా కూడా మా సీఎం సంక్షేమ పథకాలన్నీ అమలు చేస్తామన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో పాడా ద్వారా 6 వేల కోట్లు ఖర్చు చేశామనుకుంటున్న మీరు నీళ్ల కోసం ఇంత ఇబ్బందులు పడాల్సిన అవసరం ఉందా అని ప్రశ్నిం చారు. ముగ్గురాయి పై కూడా కమిషన్లు తీసుకున్నారన్నారని,అమ్మ ఒడి మూడేళ్లు మాత్రమే ఇచ్చారని అది కూడా 13000 రూపాయ లు ఇచ్చారన్నారు. పులివెందుల వైయస్ అవినాష్ రెడ్డి కుటుంబం చేతుల్లోకి వెళ్ళినప్పటి నుంచి ఇక్కడ విచ్చలవిడిగా మట్కా జూదం ప్రారంభమైం దన్నారు. ఆ మట్కా డబ్బులతోనే బ్యానర్లు వేయడం జరిగిందన్నారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఇక్కడ జూదమాడి యువత డబ్బులు పోగొట్టుకొని దొంగతనాలు పాల్పడుతున్నారని అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పులివెందుల ప్రాంతంలో జరిగిన దొంగతనాలన్నీ మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు దొంగతనాలు చేసినట్టు పోలీస్ విచారణలో తేలిందన్నారు. అలాగే వైయస్ జగన్ ఇంటి పక్కనే సిమెంట్ రోడ్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయని, భాకరాపురం ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను అన్నిటిని ఒక్కొక్క టిగా కచ్చితంగా నెరవేరుస్తుందని ఆయన తెలిపారు.

## నేడు గండి క్షేత్రంలో బహిరంగ వేలం పాట

### గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య.

ప్రజాభూమి, చక్రాయపేట

చక్రాయపేట మండలం లోని గండిక్షేత్రం లో తలనీలాలు పోగు చేసుకును హక్కు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకును హక్కు లకు సంబంధించి ఇ – టెండరు, సీల్డ్ టెండరు మరియు బహిరంగ వేలం పాట ఈ నెల 30 వ తేదీన గురువారం గండిక్షేత్రం లోని కార్యాలయం లో ఉదయం 10 :30 నిమిషములకు నిర్వహించనున్నట్లు గండి ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు. వేలం పాట దారులు ఒక సంవత్సరం పాటు తలనీలాల పోగు హక్కు కు సంబంధించి రూ. 25 లక్షల రూపాయలు, ఒక సంవత్సరం కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను హక్కు కు సంబంధించి రూ. 3 లక్షల రూపాయలు టెండర్ డిపాజిట్ చెల్లించి టెండరు దారులు వేలం పాట కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆలయ సహాయ కమీషనర్ జె. వెంకటసుబ్బయ్య తెలిపారు.

## అనంత కలెక్టర్.. సామాన్యుడైన వేళ..

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సామాన్యుడిగా మారారు. బుధవారం నగరంలోని జూనియర్ కాలేజీ వద్దనున్న, అలాగే బళ్ళారి రోడ్డు లోని అన్న క్యాంటీన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బళ్ళారి రోడ్డు లోని అన్నా క్యాంటీన్లో టోకెన్ తీసుకుని, సామాన్యులతో పాటు క్యూలో నిలబడి భోజనం వడ్డింప చేసుకుని అక్కడికి వచ్చిన ప్రజలతో కలిసి భోజనం చేశారు. అక్కడికి భోజనానికి వచ్చిన వారితో ముచ్చటిస్తూ భోజనం రుచి, శుభ్రత, నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. స్వయంగా కలెక్టర్ తమతో కలిసి భోజనం చేయడం పట్ల ఆ సమయంలో అక్కడున్న సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శభాష్ కలెక్టర్ అంటూ అభినందించారు.

## భక్తిశ్రద్ధలతో గురు పురందర దాస ఆరాధన మహోత్సవాలు


ప్రజాభూమి, అనంతపురము



నగరంలోని మొదటి రోడ్డులో ఉన్న శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో గురు పురందర దాస ఆరాధన మహోత్సవాలుబుధవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఓం సంగీత నృత్య కోలాట శిక్షణా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ దేవరకొండ కౌసల్య ఆధ్వర్యంలో కనువిందుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## గ్రామ దేవత సప్పలమ్మ మాతకు ప్రత్యేక పూజలు.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల పరిధిలో బయన్నపల్లి గ్రామంలో వెలసిన గ్రామ దేవత సప్పలమ్మ మాతకు మౌని అమావాస్య సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం, అమావాస్య, పౌర్ణమి రోజుల్లో గ్రామ దేవత సప్పలమ్మ మాతకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనానవాయితీగా వస్తోంది. అందులో భాగంగా బుధవారం అమావాస్య పురస్కరించుకొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, అమావాస్య రోజున అమ్మవారిని పూజిస్తే రోగాలు నశించిపోతాయన్నారు . దీర్ఘకాలిక రోగాలు ఉపశమనం పొందుతాయని పేర్కొన్నారు.

## కంచి సముద్రంలో మురుగునీటి కాలువలను శుభ్రం చేయించిన ఆదిమూర్తి

ప్రజా భూమి, లేపాక్షి:




మండల పరిధిలోని కంచి సముద్రం గ్రామంలో ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో చెత్తాచెదారంతో నిండిపోయిన మరుగు నీటి కాలువలను తెలుగుదేశం నాయకులు ఆది మూర్తి బుధవారం శుభ్రం చేయించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండి మురుగునీరు రోడ్డుపైకి వస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన నియోజకవర్గ నేత నాగరాజు సూచన మేరకు ఆదిమూర్తి తన సొంత నిధులను వెచ్చించి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు చెత్తాచెదారాన్ని డ్రైనేజీల్లో వేయరాదన్నారు. చెత్తను బయట ప్రాంతంలో వేయాలని సూచించారు.

## ఘనంగా మారెమ్మ జాతర

### -అమ్మవారికి పూజలు నిర్వహించిన నేతలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూముకుంట లో వెలసిన జాతర బుధవారం ఘనంగా జరిగింది. గ్రామంలో వెలిసిన గ్రామ దేవతకు స్థానికులు ఉదయం నుండి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మంత్రోచ్ఛారణల పూజలు చేపట్టారు. హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపికా వేణు రెడ్డి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో వైకాపా నాయకులు రాము, తిప్పే రుద్రయ్య, ధనుంజయ రెడ్డి, మహేష్ గౌడ్, దేవరాజు, రామాంజి, అయోగ్ భాష, బాలు, గిరి, శ్రీరాములు, శబరీష్ రెడ్డి, అయూబ్ బేగ్, ఆసిఫ్, సహారా బాను పాల్గొన్నారు.

## శాస్త్రీయ కళలను ప్రోత్సహించాలి -నాట్యరత్న సంధ్యా మూర్తి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రోజు రోజుకి పెరిగిపోతున్న పాశ్చాత్య సంస్కృతిని విడనాడి శాస్త్రీయ కళలను ప్రోత్సహించాలని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు అవార్డు గ్రహీత నాట్యరత్న సంధ్యామూర్తి పేర్కొన్నారు. ఈ దిశగా తల్లిదండ్రులు దృష్టి సారించాలని ఆమె కోరారు. బుధవారం స్థానిక మహర్షి వాల్మీకి కళ్యాణమండపంలో పట్టణంలోని శ్రీ సాయి నృత్య కళానిలయం 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో, భారతదేశం విభిన్న సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయంగా ఉంటుందన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైనా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం పాశ్చాత్య పోకడల వల్ల సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రీయ కళలను ప్రోత్సహించాలని సూచించారు. మరుగున పడుతున్న పల్లెల సంస్కృతి ని కాపాడుకోవడానికి జానపద కళలను సైతం ప్రోత్సహించాలన్నారు. ఇందులో భాగంగా కళానిలయం విద్యార్థినిలు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళానిలయం నిర్వాహకులు వారిజానాథ్, హోమియోపతి వైద్యులు నారాయణరావు, హరినాథ్ పాల్గొన్నారు.





## రాప్తాడు పంచాయతీ అభివృద్ధిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### -మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళి

### -సర్పంచ్ సాకే తిరుపాల్ ను ఘనంగా సన్మానించిన నాయకులు అధికారులు

ప్రజాభూమి, రాప్తాడు :

మండల కేంద్రం రాప్తాడు గ్రామపంచాయతీ అభివృద్ధిని ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ ఆదర్శంగా తీసుకొని ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి అన్నారు. రాప్తాడు గ్రామ పంచాయతీ ఆదర్శ పంచాయతీగా ఎన్నికై ఢిల్లీలో రిపబ్లిక్ డే నాడు ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఉత్తమ



గ్రామపంచాయతీ అవార్డును అందుకున్న సర్పంచ్ సాకే తిరుపాల్ ను బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల తెదేపా ఇన్చార్జ్ ధర్మవరపు మురళి ,ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులు అధికారులు ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గ్రామపంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేసి గ్రామా భివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు సహకారాలు అందించాలని అప్పుడే గ్రామపంచాయతీ లో ఆదర్శంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఈ ఓ ఆర్ డి ఆనంద్ ,పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ,ఎంఈఓ మల్లికార్జున నాయకులు జెసిబి కుల్లాయప్ప, జూటూరు రామకృష్ణ సాకే నారాయణస్వామి ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

## వికసిత్ "అనంత" లక్ష్య సాధనకు కృషి చేయాలి

### 20 సూత్రాల కార్యక్రమాల అమలు చైర్మన్ లంకా దినకర్

ప్రజాభూమి, అనంతపురము

దేశ ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం వికసిత భారత్-2047 అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్ష స్వర్ణాంధ్ర-2047 అని, ఈ లక్ష్యంతో చేసే కార్యాచరణ ద్వారానే అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ప్రస్తుత సవాళ్లను అధిగమించి విజయవంతంగా "వికసిత అనంతపురము" దిశగా లక్ష్య సాధనకు కృషి చేయాలని 20 సూత్రాల కార్యక్రమం చైర్ పర్సన్ లంకా దినకర్ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం అనంతపురం జిల్లాలో " కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక



సదుపాయాలకు సంబంధించిన అంశాలపైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి., జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో చైర్మన్ లంకా దినకర్ మాట్లా డుతూ, ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, 2019- 24 మధ్య జరిగిన అవకతవకలు, ప్రస్తుత అమలు తీరు పైన సమీక్షించారు. అలాగే, ప్రతి గ్రామ పరిధిలోని ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న జల్ జీవన్ మిషన్ అమలు తీరు, అనంతపురం పట్టణంలో అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలపైన, గ్రామీణసడక్ యోజన, లక్ పతి దీదీ, కళ్యాణ్ అన్న యోజన, పీఎం సూర్య ఘర్ మరియు కుసుమ్, పీఎం ఆవాస యోజన, పీఎం విశ్వకర్మ, పట్టణ అభివృద్ధి నిధుల వినియోగ ప్రణాళిక, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుతో పాటు, జిల్లాను ఎలెక్ట్రానిక్ వస్తు తయారీ కేంద్రంగా మలచడానికి ప్రణాళికలు, పారిశ్రామికీకరణ అభివృద్ధి తదితర అంశాలపైన సమీక్ష చేయడం జరిగింది. అలాగే వివిధ అంశాల పైన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సిపిఓ అశోక్ కుమార్, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, డ్వామా పిడి సలీం భాష, స్కిల్ డెవలప్మెంట్ అధికారులు ప్రతాప్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మీడియాపై ఎమ్మెల్యే గుమ్మనూరు వ్యాఖ్యలు హేయం

### - వలస వచ్చిన నేతవి.. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి

### - పాత్రికేయ మిత్రులకు సంపూర్ణ సంఘీభావం

### - ఏ ఐ ఎస్ బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి

ప్రజాభూమి, అనంతపురము

ఎన్నికలకు ముందు పాత్రికేయులను బ్రతిమిలాడి మరీ వార్తలు రాయించుకొని గెలిచిన గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం.. గెలిచిన తర్వాత అహంకారంతో అదే పాత్రికేయులను రైళ్ల పట్టాలపై పండ పెట్టేందుకు కూడా వెనకాడనని చెప్పడం ఆయన అవకాశవాద రాజకీయానికి నిదర్శనమని, పాత్రికేయులపై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర హేయమైనవిని, వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే వాటిని వెనక్కి తీసుకొని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ ఐ ఎస్ బి) జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి డిమాండ్ చేశారు. బుధవారం ఈ ఆయన మీడియాతో



మాట్లాడుతూ, "అనంతపురం జిల్లాకి వలస వచ్చిన నేతవి. దమ్ము, ధైర్యం ఉన్న అనంత పాత్రికేయులు నీలాంటి అవకాశవాద రాజకీయ నాయకులను ఎంతోమందిని చూశారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే అనంత జిల్లాలో మీకు రాజకీయ భవిష్యత్తు ఉండదని గుర్తుపెట్టుకోవాలి. మరోసారి ఇలాంటివి పునరావృతమైతే పాత్రికేయులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు ఉద్యమిస్తాం" అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పృథ్వి పాత్రికేయులకు తన సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలి

### - అన్న క్యాంటీన్ లను ప్రతి రోజూ తనిఖీ చేయాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

### - నగరంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని, భోజనం తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

జిల్లాలోని ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. బుధవారం అనంతపురం పట్టణంలోని జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ ని, బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ లో స్వయంగా కౌంటర్ దగ్గరికి వెళ్లి టోకన్ తీసుకొని లైన్ లో నిలబడి అన్నం పెట్టించుకుని సామాన్య ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేసి, అనంతరం ప్లేట్ ని శుభ్రపరిచారు. ఇందులో భాగంగా భోజనం నాణ్యతగా ఉందా అంటూ ప్రజలతో ఆరా తీశారు. భోజనం బాగుందని ప్రజలు తెలిపారు. అనంతరం భోజనం తయారీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ



బియ్యం, ఇతర వస్తువులు నాణ్యతగా ఉన్నాయా, లేదా అంటూ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జూనియర్ కళాశాల వద్దనున్న అన్న క్యాంటీన్ లో సిబ్బంది సరిగా పనిచేయడం లేదని, వారిపై చర్యలు తీసుకోవాలని, సంబంధిత ఏజెన్సీని మార్చాలని ఆదేశించారు. బళ్లారి బైపాస్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ వద్ద శానిటేషన్ మరింత మెరుగు పరచాలన్నారు. జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ప్రతి అన్న క్యాంటీన్ కు ఒక నోడల్ అధికారిని నియమించాలని, అన్న క్యాంటీన్ లలో సమయానికి భోజనం నాణ్యతగా పెడుతున్నారా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్నిచోట్ల నాణ్యతగా భోజనం ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, మున్సిపల్ ఆర్డీ విశ్వనాథ, తదితరులు పాల్గొన్నారు.

## మద్దిపి లో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్, టిడిపి నాయకులు

ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని మద్దిపి గ్రామంలో గత కొద్ది రోజులుగా నెలకొన్న నీటి సమస్యను బుధవారం సర్పంచ్ గంగ లక్ష్మమ్మ, టిడిపి నాయకులు పరిష్కరించారు. మద్దిపిలో సగం గ్రామానికి నీటిని సరఫరా చేసే పైపైన్ పూర్తిగా మూసుకుపోయింది. దీంతో గ్రామంలో కొంత భాగం నీటి సమస్య తలెత్తింది. ఈ విషయాన్ని సర్పంచ్ గంగ రత్నమ్మకు, టిడిపి నాయకులకు గ్రామస్తులు తెలియజేశారు. అందుకు స్పందించిన వారు బుధవారం జెసిబి



తో పైపులైను పూర్తిగా తొలగించి నూతన పైపు లైను వేశారు. దీంతో తాగునీటి సమస్య పరిష్కారమైందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నాగలింగారెడ్డి, బయనపల్లి రవి, ఆదినారాయణ రెడ్డి, అంజి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి హయాంలో 10లక్షల కోట్లు అప్పు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



వైసిపి హయాంలో 10లక్షల కోట్లు అప్పు చేసిందని ఎమ్మెల్యే నంద్యాల వరాదరాజుల రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విపరీతమైన అప్పులు చేసి, ఆ అప్పులకు తగ్గ ఆస్తులు కుదబెట్టలేదని, 10లక్షల కోట్లు అప్పుకు 72 కోట్ల రూపాయలు వడ్డీ కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ గతంలో చేసిన అప్పుల వలన సంక్షేమ పథకాలు అమలు చేయలేని పరిస్థితి ఏర్పడిందని వివరించారు. వివిధ పనుల కోసం అమినిటీస్ కొరకు వేల కోట్లు వెచ్చించారని, ఇప్పటికీ కాంట్రాక్టర్ లు చేసిన పనులకు డబ్బులు చెల్లించి లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. బకాయిలు చెల్లిస్తేనే కొత్త అప్పులు రాష్ట్రానికి వచ్చే పరిస్థితి వుందన్నారు. నిరంతరం రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. వైసిపి హయాంలో విపరీతమైన దోపిడీ జరిగిందని అందుకే ప్రజలు వైసిపి కి బుద్ధి చెప్పారని వివరించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చి 7 నెలలు అయిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ప్రజలు గమనించాలని తెలిపారు. సంవత్సరానికి 70 లక్షల కోట్ల రూపాయలు వడ్డీ అసలు చెల్లించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, వైసిపి హంగుల కోసం వేల కోట్లు వెచ్చించారని విమర్శించారు. 19 వేల కోట్ల రూపాయల పైచిలుకు ప్రజల డబ్బును వైసిపి ప్రభుత్వం దుబారా చేసిందని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే 3 వేల రూపాయలు పెన్షన్ 4 వేలకు పెంచడంతో పాటు కేవలం సచివాలయ వ్యవస్థను ఉపయోగించి పెన్షన్ పంపిణీ చేశామని వివరించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. రానున్న 3 సంవత్సరాలలో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. దావోస్ పర్యటనలో సీఎం చంద్రబాబు పరిశ్రమలను ఏపీకి ఆహ్వానించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిల్ కుమార్, మాజీ కౌన్సిలర్లు తలారి పుల్లయ్య, జంబాపురం రామాంజనేయ రెడ్డి, నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradeshand Published from Door No 70-7-28/1a,Krishna Nagar,SBI colony park,Ramanayyapeta,Kakinada -533003,Andhra Pradesh Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677